RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

సంపుటి : 13 | సంచిక : 92 | రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 24 మంగళవారం,జూన్,2025 | పేజీలు : 4+ | ₹3

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## జాతీయ మేలుకొలిపే జ్వాలగా శ్యామప్రసాద్ ముఖర్జీ

- డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ మాజీ ఎంపీ భువనగిరి
- (స్వర్గీయ శామ్ ప్రసాద్ ముఖేర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా)



జూన్ 23 స్వర్గీయ శామ్ ప్రసాద్ ముఖేర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా, సంకల్పంతో సిద్ధి ఎలా సాదించగలమో వారి జీవితమే ఒక గొప్ప ఉదాహరణ. వారు జీవితం కాలం నమ్మిన, పోరాడిన సిద్ధాంతం "ఒక దేశంలో, రెండు రాజ్యాంగాలు, రెండు జెండాలు, ఇద్దరు ప్రధానులు" నడవదు, నడవదు అని పోరాడి చివరకు తానూ నమ్మిన సిద్ధతనికి జీవితాన్ని భారత మాతకు అర్పించిన జ్వాలా స్వర్గీయ ముఖేర్జీ.నాయకత్వానికి పుట్టినవాడు – సేవకు పెరిగినవాడుజననం మరియు ప్రాథమిక విద్య1901 జూలై 6న, కలకత్తాలో జన్మించిన డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ, భారత మేధోసంపదకు మహెూన్నతంగా నిలిచిన సర్ అశుతోష్ ముఖర్జీ కుమారుడు.చిన్ననాటి నుంచే అసాధారణ మేధస్సు కలిగిన ఆయన, ప్రెసిడెన్సీ కళాశాల, కలకత్తా నుండి ఇంగ్లీష్ లో బీఏ, ఆ తర్వాత ఎంఏ మరియు బీఎల్ పూర్తి చేశారు. కేవలం 23 ఏళ్ల వయసులో, లండన్లోని లింకన్ ఇన్ నుండి బారిస్టర్ అయ్యారు బ్రిటిష్ పాలనలో భారతీయుడిగా ఇది ఒక అరుదైన ఘనత. యువ వీసీగా విద్యా పునరుజ్జీవనపు దీపం– విద్యా లోకంలో అసాధారణ స్థానంకేవలం 33 ఏళ్ల వయసులో, ఆయన కలకత్తా విశ్వవిద్యాలయం ఉపకులపతిగా నియమితులయ్యారు (1934–1938).ఆయన పదవీ కాలంలో:భారతీయ భాషలకు ప్రోత్సాహం,శాస్త్రీయ విద్యాభివృద్ధి,మహిళా విద్యకు ఆసక్తి,విద్య ద్వారా జాతీయత చైతన్యాన్ని ప్రేరేపించడం."విద్య అంటే కేవలం పాఠాలు కాదు అది దేశానికి ఆత్మను నూరిపోసే సాధనం" అని వారి నమ్మకం.దేశ విభజన రాజకీయాలను ఎదిరించిన జాతీయవాది.కాంగ్రెస్, హిందూ మహాసభ, జాతీయ చైతన్యంప్రారంభంలో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పట్ల మానసిక అనురక్తితో రాజకీయ జీవితం ప్రారంభించిన ముఖర్జీ, 1929లో బెంగాల్ శాసన మండలికి ఎన్నికయ్యారు. అయితే, కాంగ్రెస్ ముస్లిం లీగకు అండగా వ్యవహరించడాన్ని చూసి ఆయన అసహనం వ్యక్తం చేశారు.ఆ తరువాత 1943 నుండి 1946 వరకు హిందూ మహాసభ అధ్యక్షుడిగా ఉన్నారు. ఆయన ప్రయత్నం హిందూ స్వాభిమానం పేరుతో విభజనకు వ్యతిరేకంగా జాతీయ ఐక్యతకు తన శక్తినంతా వడ్డారు. ఒక రాజకీయ నాయకుడిగానే కాకుండా, సేవాతత్ప్రయంతో బెంగాల్ కరువు (1943) సమయంలో ఆయన బెంగాల్లో లో పెద్ద ఎత్తున సహాయక చర్యలు చేపట్టి బ్రిటిష్ పాలనలోని నిర్లక్ష్యాన్ని తీవ్రంగా విమర్శించారు.ఒక దేశం, రెండు భిన్న అభిప్రాయాలు:1947 ఆగస్టు 15న, భారత స్వాతంత్ర్యం అనంతరం నెహ్రూ తొలి కేబినెట్లో పరిశ్రమలు మరియు సరఫరా శాఖ మంత్రిగా నియమితులైన ముఖర్జీ, త్వరలోనే ఆలోచనాత్మక విభేదాలకు గురయ్యారు. నెహ్రూ విధానాలు దేశాన్ని బలహీన పరచడమే కాకుండా, మున్ముందు దేశ సమగ్రతకు ముప్పు వాటిల్లుతుంది అని అనినిత్యం నెహ్రూ తో ధార్మిక, జాతీయ, భారత భవిషత్తు పై వివాదం కొనసాగింది.

### ప్రధాన విభేదాలు:

భారత విభజన: మత పునాది మీద దేశాన్ని చీల్చడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు.కాశ్మీర్: ఆర్టికల్ 370ను వ్యతిరేకిస్తూ, ఇది దేశాన్ని చీల్చుతుందని హెచ్చరించారు.అల్పసంఖ్యాక వర్గాల తీరుపై విమర్శలు– పాకిస్తాన్నై నెహ్రూ అనుకూల వైఖరిని ధ్వజమెత్తారు.నెహ్రూ–లియాకత్ ఒప్పందం (1950): తూర్పు పాకిస్తాన్లో హిందువుల హక్కులను (బాంగ్లాదేశ్)నిర్లక్ష్యం చేయడమని విమర్శించారు.1950 ఏప్రిల్లో ఆయన మంత్రి పదవికి రాజీనామా చేసి ఇలా ప్రకటించారు:"దేశాన్ని బలహీనపరిచే విధానాల్లో భాగస్వామిగా ఉండలేను"జన సంఘ్ –ఓ ఆశా దీపం.దేశ భక్తి, జాతీయవాదం, భారత మూల ధర్మం ఆధారంగా భారతను నిర్మించే దిశగా, భారతీయ జన సంఘ్ స్థాపించారు, అదే నేటి ప్రపంచంలో అతి పెద్ద రాజకీయ పార్టీ "భారతీయ జనతా పార్టీ". అది 1951 లో మద్దతుతో ప్రారంభించడం జరిగింది.ఆయన ధ్యేయం:ఒక దేశం – ఒక రాజ్యాంగం– ఒక జెండా,సాంస్కృతిక జాతీయత,ఆర్థిక స్వేచ్ఛకు తోడు దేశ భద్రత,ప్రత్యేక హెూదా అనే భావనను తిరస్కరించడం

### ప్రసిద్ధ నినాదం:

"ఒకే దేశంలో రెండు రాజ్యాంగాలు, రెండు ప్రధానులు, రెండు జెండాలు కుదరదు!"ధర్మ రాజ్యానికి న్యాయ మేధావి సంభాషణలలో పరిపక్వత రాజ్యాంగంపై అవగాహన.ఆయన రాజ్యాంగ రచనా కమిటీ సభ్యుడు కాకపోయినా, సంసత్తులో చేసిన ప్రసంగాలు ఆలోచనాత్మకంగా, దూరదృష్టితో ఉండేవి.

### ఆయన హెచ్చరించిన విషయాలు:

ఆర్టికల్ 370 వల్ల దేశ విభజన ప్రమాదం,సెక్యులరిజం పేరిట ఓటు బ్యాంకు రాజకీయాలు,అత్యధిక రాష్ట్రల ఆర్థిక నియంత్రణ సరి కాదు,ఆయన సూచించినది. ధ్యాత్మిక ప్రజాస్వామ్యం మరియు వికేంద్రీకరణతో కూడిన ఐక్యత,కాశ్మీర్లో బలిదానం – ఇప్పటికీ అడిగే ప్రశ్నలకు సమాధానం లేదు తుదిశ్వాస తీసుకున్న త్యాగయాత్ర. అప్పట్లో నెహ్రూ తెచ్చిన ఆర్టికల్ 370 కారణంగా భారతీయులు కాశ్మీర్ కు వెళ్లాలంటే పర్మిట్ ( వీసా లాగ) తీసుకోవాలి. కానీ దేశ భక్తి, దేశ ఐక్యతకు కట్టుబడిన స్వర్గీయ ముఖేర్జీ గారు, పర్మిట్ అనే పదాన్ని వ్యతిరేకిస్తూ"''జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసీ? (జన్మనిచ్చిన తల్లి, మాతృ దేశం స్వర్గానికంటే గొప్పవి) అనే స్పూర్తితో 1953లో, ఆర్టికల్ 370ను వ్యతిరేకిస్తూ, కాశ్మీర్లో అనుమతి లేకుండా ప్రవేశించేందుకు కాశ్మీర్ సత్యాగ్రహం చేపట్టారు. కానీ దేశానికి ఐక్యత దీపంగా ఎదుగుతున్న స్వర్గీయ ముఖేర్జీ గారిని షేక్ అబ్దుల్లాహ్ ప్రభుత్వం మే 11న అరెస్ట్ చేసి, నిశాత్ గార్డెన్లో (శ్రీనగర్) నిర్బంధంలో ఉంచారు. జూన్ 23, 1953న సందేహాస్పద పరిస్థితుల్లో నిర్బంధంలోనే వారు మృతి చెందారు. కేవలం 51 సంవత్సరాలకే వారు తన ప్రాణాన్ని భారత ఐక్యత కొరకు అర్పించారు. వారి మరణానికి కారణం విచారణ జరపాలని అయన తల్లి నెహ్రూ గారిని వేడుకున్న "మౌనమే" సమాధానం అయింది.స్వర్గీయ ముఖేర్జీ గారి ఆర్టికల్ 370 రద్దు అనే సంకల్పాన్ని, సరిగ్గా 66 సంవత్సరాల తర్వాత భారతీయ జనతా పార్టీ, ప్రధాన మంత్రి మోడీ గారు 2019 రద్దు చేసి స్వర్గీయ శామ్ ప్రసాద్ ముఖేర్జీ గారి ఆత్మకు నిజమైన నివాళులు అర్పించారు. వారి జీవితం ఆశయ సాధనకు ఒక స్ఫూర్తి. ప్రధానంగా2019లో ఆర్టికల్ 370 రద్దు ఆయన స్వప్నానికి న్యాయంసాంస్కృతిక జాతీయత అనే భావనకు ఉదయంవామనుడిగా మొదలైన బీజేపీ " ఇంతింతై వటుడింతయై" ఈ రోజు ప్రపంచంలో అత్యంతపెద్దయిన రాజకీయ పార్టీగా అవతీరంచటానికి స్వర్గీయ ముఖేర్జీ బలిదానం బలమైన స్ఫూర్తి అయ్యింది.డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ, కేవలం రాజకీయ నాయకుడు కాదు. అయన ఒక దేశభక్తుడు, శాస్త్రవేత్త, విద్యావేత్త, సంస్థాపకుడు, చివరికి జాతీయ ఐక్యత కోసం ప్రాణం అర్పించిన వీరుడు.జీవితం నతు కాలతః, కర్మణా ఏవ శోభతే!మనం ఎన్ని రాజులు జీవించాము అన్నది కాదుఎలా జీవించాం అనేదే ముఖ్యం....

## కాంగ్రెస్ కార్యకర్తలకే ఇందిరమ్మ ఇళ్లు...!

- బీజేపీ గ్రామ అధ్యక్షులు సత్యనారాయణ



జగదేవపూర్ మండలం, జూన్ ,23,(నగర నిజం): కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశారని తిగుల్ నర్సాపూర్ గ్రామ బిజెపి పార్టీ అధ్యక్షులు సత్యనారాయణ ముదిరాజ్ అన్నారు.సోమవారం శ్రీ కొండపోచమ్మ దేవాలయం వద్ద ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లు అర్హులైన నిరుపేదలకు ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ,ముడుపులు అప్పజెప్పిన వారికి ఇస్తున్నారన్నారని అన్నారు.కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రధానమంత్రి అవాస్ యోజన పథకం కింద ఇస్తున్న ఇండ్లను అర్హులందరికీ ఇస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం తమే పూర్తిగా ఇస్తున్నట్లు ప్రచారం చేసుకుంటుందని విమర్శించారు.ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో అవినీతి అక్రమాలను అరికట్టి అర్హులకు ఇండ్లు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూమండలం లో ఇందిరమ్మ ఇళ్ల అనర్హులకు కేటాయించారని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ అనుచరులకు కార్యకర్తలకే ఇండ్లు కేటాయించి అర్హులైన పేదలకు అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరు గ్యారంటీల వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా స్థానిక సంస్థల ఎన్నికల ఓట్ల కోసం ప్రజలను మభ్యపెడుతుందని దుయ్యపట్టారు, అధికారంలోకి వచ్చి దాదాపు రెండు సంవత్సరాలు కావస్తున్న ఏ ఒక్క సంక్షేమ పథకం కూడా సక్రమంగా అమలు చేయలేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో దరఖాస్తులు తీసుకున్నారని గుర్తు చేశారు. గ్రామాల్లో చాలా మంది నిరుపేదలు గూడు లేక వర్షాకాలంలో గుడిసెలకు కవర్లు కప్పుకుని జీవనం కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మొదటి విడతలో ఇస్తామని నేడు తీరా చూస్తే పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందని ద్రాక్షగా మారిందని తెలిపారు. చిన్న వయసులో ఇంటికి పెద్ద దిక్కును కోల్పోయి గూడు లేక అద్దె ఇళ్లలో పిల్లలతో బతకుబండిని కొనసాగిస్తున్న వారిని కాంగ్రెస్ ప్రభుత్వం మరిచిపోయిందని వాపోయారు. అలాగే ఏళ్ల తరబడిగా ఎట్టి కష్టాలు చేస్తూ కూలీన పెంకుటిల్లు, పూరి గుడిసెలో బతుకులు వెళ్లదీస్తున్న గరీబోళ్ల సొంతింటి కళ కలగానే మిగిలిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థికంగా ఉన్నవారికి కాకుండా పేదలకు ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వకపోతే వారి పక్షాన నిలబడి ఇళ్లు వచ్చే వరకు ఉద్యమిస్తామని తెలిపారు.మాట ఇచ్చి తప్పడం కాంగ్రెస్ పార్టీకి వెన్నతో పెట్టిన విద్య అని విమర్శించారు.

## తెలంగాణ అవుట్‌డోర్ మీడియాకు మద్దతు ఇవ్వండి

- ఎంఎల్ సి మల్లన్నతో కీలక అంశాలను చర్చించిన టోమో



హైదరాబాద్, జూన్ 23 (నగరనిజం న్యూస్ )తెలంగాణ అవుట్‌డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్ (టోమో) సభ్యులు ఎంఎల్‌సి మల్లన్నను కలిసారు. సందర్భంగా టోమో ఎదుర్కొంటున్న ప్రధాన సవాళ్లను మరియు తెలంగాణ రాష్ట్రంలో ఓఓహెచ్ పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే దిశగా సహాయం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ప్రతి ప్రభుత్వం , ప్రభుత్వ పథకానికి మద్దతు ఇస్తూ, సామాన్యుల చెంతకు అవి చేరుకోవడానికి టోమో సంవత్సరంలో 365 రోజులు 24/7 కనీస ఖర్చుతో మద్దతు అందిస్తుంది. "టోమో అసోసియేషన్ సభ్యులను కలవడం , వారితో అభిప్రాయాలను పంచుకోవడం చాలా ఆనందంగా ఉంది. మన ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో బహిరంగ మీడియా పరిశ్రమకు సంబంధించిన సమస్యలపై టోమోతో కలిసి పనిచేయడానికి ఎదురుచూస్తున్నాను" అని ఎంఎల్ సి శ్రీ మల్లన్న అన్నారు.టోమో జనరల్ సెక్రటరీ, శ్రీ రమేష్ మాట్లాడుతూ సార్వత్రిక కొవిడ్ 19 లాక్‌డౌన్ ప్రారంభంలో, మునుపటి బిఆర్ఎస్ ప్రభుత్వం వారికి మాత్రమే బాగా తెలిసిన కారణాల వల్ల మరియు 2 – 3 ప్రకటనల ఏజెన్సీలకు ఆయాచితంగా అనుకూలంగా ఉండటానికి జిహెచ్ఎంసి పరిమితుల్లో మాత్రమే వర్తించే నం.68ని 23–04–2020 తేదీ న విడుదల చేసింది . పైన పేర్కొన్న . ఇప్పటికే ఉన్న యూనిపోల్స్ మరియు హోర్డింగ్‌ల కోసం 15 అడుగుల గరిష్ట ఎత్తు నిబంధన విధించటంతో పాటుగా అనేక కొత్త మరియు అమలు చేయలేని పరిమితులను గతంలో అనుమతించబడిన 80 అడుగుల ఎత్తుతో పాటు అనేక ఇతర అమలు చేయలేని పరిమితులను హోర్డింగ్స్ కు విధించారు..నిబంధనలు మరియు షరతులను అమలులోకి వచ్చిన తర్వాత, జిహెచ్ఎంసి పరిమితులలోని అన్ని హోర్డింగ్‌లు మరియు యూనిపోల్స్ అక్కడ తొలగించబడ్డాయి, దీని ద్వారా 50,000ం కుటుంబాల జీవనోపాధి మరియు ఉద్యోగాలను (ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా) లాక్కోవడం జరిగింది, అంతేకాకుండా వందలాది ఏజెన్సీల కు ఆర్థిక నష్టాలు కలిగించింది. దీనితో అవి దివాలా తీయడం జరిగింది, అంతేకాకుండా జిహెచ్ఎంసి కి ప్రకటనల రుసుములో కోట్లాది రూపాయల నష్టాన్ని కూడా కలిగించింది.బహిరంగ ప్రకటనల ఏజెన్సీలు హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌లో భాగం. "తెలుగు మహా సభలు" ప్రతిష్టాత్మక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గౌరవనీయ భారత రాష్ట్రపతి శ్రీ రామ్‌నాథ్ కోవింద్ మీడియాను ఉద్దేశించి ప్రసంగించారు. తనను స్వాగతిస్తూ హోర్డింగ్ ఏజెన్సీలు ఏర్పాటు చేసిన హోర్డింగ్ లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. హైటెక్స్‌లో జరిగిన మరో అంతర్జాతీయ కార్యక్రమం 2017కు ముఖ్య అతిథి యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా అధ్యక్షుడి గౌరవ సలహాదారు శ్రీమతి ఇవాంకా ట్రంప్ ను స్వాగతిస్తూ హోర్డింగ్ ఏజెన్సీలు నగరం అంతటా స్వాగత హోర్డింగ్‌లను ప్రదర్శించాయి, దీనిని తెలంగాణ ప్రభుత్వం మరియు గ్లోబల్ మీడియా కూడా ప్రశంసించింది.సర్, దయచేసి మమ్మల్ని వ్యాపారం చేయడానికి అనుమతించమని మేము మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాము, నిర్మాణం మరియు ప్రజల భద్రతకు మేము ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తాము. ప్రభుత్వం కొత్త విధానాన్ని రూపొందించి, మమ్మల్ని వ్యాపారం చేయడానికి అనుమతిస్తే ప్రభుత్వానికి 200–225 కోట్లకు పైగా ఆదాయం వస్తుంది . జిహెచ్ఎంసి మరియు ఎంఎ యుడి శాఖల పరిధిలోని జోనల్ కమిషనర్ స్థాయిలో అనుమతులు ఉండాలని మేము మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాము..." అని అన్నారు. జనరల్ సెక్రటరీ కె. రమేష్, జాయింట్ సెక్రటరీ ఎస్.మధు, ట్రెజరర్ డి. విష్ణు వర్ధన్, ఎగ్జిక్యూటివ్ సభ్యుడు కె. మహేష్, ఎగ్జిక్యూటివ్ సభ్యుడు టి. రాజు, మెంబర్ సనత్ మరియు ఇతర సభ్యులు ఎంఎల్ సి ని కలిసిన వారిలో ఉన్నారు.

## ఆర్ జె డి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలుగా తిరిగి శోభయాదవ్ నియామకం



- రాజకీయ లబ్ది కోసం బిసి వాదాన్ని ఎన్నుకున్న ఎంఎల్సి కవిత
- మేకవన్నె పులి కవిత ను నమ్మవద్దని శోభయాదవ్ హెచ్చరిక

హైదరాబాద్ జూన్ 23 (నగరనిజం న్యూస్ ) :రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్ జె డి) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలుగా తిరిగి శోభయాదవ్ నిమితులయ్యారు. ఈ మేరకు ఆర్జేటి జాతీయ అధ్యక్షులు లాలూ ప్రసాద్ యాదవ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలుగా నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. వరుసగా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలిగా కొన సాగుతూ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తూ ప్రజల్లో తనకంటూ గుర్తింపు పొందారు. తనను తిరిగి రాష్ట్ర అధ్యక్షురాలుగా నియమించిన పార్టీ జాతీయ అధ్యక్షులు లాలూ ప్రసాద్ యాదవ్ కు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శోభయాదవ్ మాట్లాడుతూ గతం లో జాగృతి సంస్థను పెట్టి బీసీలకు వరగబెట్టిందేమీ లేదని విమర్శించారు.నేడు రాష్ట్రంతో పాటు దేశంలో బీసీ వాదం బల బలంగా వినపడుతుంది రాబోయే కాలంలో తమకు పుట్టగతులు ఉండవన్న భయంతో నేడు బిసి వాదాన్ని కవిత ఎత్తుకున్నారని ఆమె దుయ్యబట్టారు. గతంలో జాగృతి సంస్థ స్థాపించి బీసీలకు వరగబెట్టింది ఏమిటని ఆమె ప్రశ్నించారు లాక్ డౌన్ సమయంలో గానీ ఇతర సమయాల్లో గాని బీసీలకు బీసీలు అనేక ఇబ్బందులు ఎదురుకోన్నప్పటికి ఆమె ఎలాంటి సహకార అందించకపోగా ఇప్పుడు తమకు రాజకేయ భవిషత్ ఉండబోదన్న అనుమానామ్ తో బీసీ వాదాన్ని ఎంచుకున్నారని విమర్శించారు. ఇపుడు జాగృతి పేరుతో బీసీ వాదాన్ని ఎత్తుకోవడంలో గల ఆంతర్యం ఏమిటని ఆమె ప్రశ్నించారు అంతేకాకుండా రాజకీ భవిషత్ కోసం నేడు బీసీ సంఘం జాతీయ నాయకులు ఆర్ కృష్ణయ్య నువ్వు కలవడం గల ఉద్దేశం ఏమిటని ఆమె ప్రశ్నించారు.10 ఏళ్ళుగా గుర్తు రాణి బీసి లు ఇపుడు గుర్తుకు వచ్చారా అని ప్రశ్నించారు. బీసీలు లేనిదే రాజ్యం లేదని రాజ్యాధికారం లేదని ఎలాగైనా బీసీల పట్ల కపట ప్రేమను ప్రదర్శించి తిరిగి రాజకీయ లబ్ధిని పొందాలని చూస్తుందని ఆమె తీవ్రస్థాయిలో విమర్శించారు. బీసీల విషయంలో కవిత చెప్పే కల్లబొల్లి మాటలను బీసీలు విశ్వసించ వద్దని ఆమె పిలుపునిచ్చారు. ఇలాంటి మేకవన్నె పులులను మనము నమ్మవద్దని ఆమె బీసీలను హెచ్చరించారు. బీసీలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 42 శాతం రిజర్వేషన్లను వెంటనే అమలు చేయాలని అందుకు జీఓ తెచ్చి త్వరలో జరగబోయే స్థానిక సంస్థ ఎన్నికలకు ముందు జీవోను అమలు చేయాలని శోభయాదవ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



నగరనిజం

24 మంగళవారం,జూన్,2025

# ప్రజా నాయకుడు తూముకుంట నర్సారెడ్డిని సస్పెండ్ చేయమనడం సరికాదు

- **బీసీ జిల్లా అధ్యక్షులు కందూరి అయిలయ్య**



కుకునూరు పల్లి మండలం, జూన్ 23,(నగర నిజం): మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బీసీ జిల్లా అధ్యక్షులు కందుకూరు ఐలయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో బి ఆర్ ఎస్ కోవర్టుగా పనిచేస్తున్నాడని పిసిసి అధ్యక్షుని కలిసి నర్సారెడ్డిని సస్పెండ్ చేయమనడం విడ్డూరంగా ఉంది ఒక రాష్ట్ర పీసీసీ స్థాయిలో అధ్యక్షులు మహేష్ గౌడ్ పార్టీ బలోపేతానికి పిలుపునిస్తే జిల్లా అధ్యక్షులు నర్సారెడ్డి తుచ్చా తప్పకుండా పాటిస్తూ నాయకులకు కార్యకర్తలను క్రమశిక్షణతో ముందుకు తీసుకువెళుతూ పార్టీని బలోపేతం చేస్తునంధుక ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రతిరోజు ప్రజల మధ్య ఉంటూ ఎక్కడ కాంగ్రెస్ కార్యకర్తకు ఆపద వస్తే అక్కడ క్షణంలో వెళ్లి వాళ్ల సమస్యలు పరిష్కరిస్తున్నందుకు కెసిఆర్ ఎమ్మెల్యే గెలిచి సంవత్సరన్న అయిందని సిద్దిపేట కలెక్టరేట్ నుండి పాదయాత్ర చేసినందుకు గజ్వేల్ లో ఒక గౌరవ మంత్రి వస్తున్నాడు అంటే క్షణాల్లో కార్యకర్తలకు పిలుపునిచ్చి కార్యక్రమాలను సక్సెస్ చేసినందుకు చేస్తున్నందుకు నర్సారెడ్డిని సస్పెండ్ చేయమనడం ఒక గజ్వేల్ నియోజకవర్గం ఇన్చార్జి ఉన్నందుకు ఆయన పిలుపునిస్తే ప్రతి నాయకుడు హాజరు కాక ఆయన ప్రజా బలాన్ని చూసి తట్టుకోలేక ఆయనను ఏ విధంగా మానసికంగా కావచ్చు బలహీనంగా చేయాలని ఉద్దేశంతో కోవర్ట్ గా మారింది టిఆర్ఎస్కు మీరు అని ప్రజలందరికీ తెలుసు మీకు పార్టీ మీద అభిమానమే ఉంటే కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి నర్సారెడ్డి నియోజకవర్గం ఇంచార్జి పిలుపుమేరకు కానీ మీరు పార్టీ కార్యక్రమాలకు బేకార్త్ చేస్తూ పార్టీ పిలుపును ఉల్లంఘిస్తూ ప్రజల్లో పార్టీని చులకన చేసే విధంగా చేస్తున్నటువంటి మిమ్మల్ని గజ్వేల్ నియోజకవర్గం ఇన్చార్జిగా ఉన్న ఎవరైనా పార్టీ నుండి సస్పెండ్ చేసే అధికారం ఉంది కానీ ఇటువంటి వాళ్ళను అధిష్టానం పిసిసి కార్యవర్గం చూసుకుంటుంది అని నర్సారెడ్డి పని ఆయన పార్టీ కార్యక్రమాలను ముందుకు ముందుకు తీసుకు వెళుతున్న గజ్వేల్ టైగర్ నరసన్న ఇప్పటికైనా పార్టీ కార్యక్రమాలను కలిసి వచ్చి పార్టీ కార్యక్రమాలు విజయవంతం చేయాలని చెప్పి నా యొక్క విన్నపం ఏమన్నా పార్టీలో చిన్నచిన్న సమస్యలు ఉంటే విభేదాలు ఉంటే పార్టీ పెద్దలతో కూర్చుని చర్చించి దాన్ని పరిష్కరించుకోవాలి తప్ప ఈ విధంగా చేయడం న్యాయం కాదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కొండపాక మండలం ఏఎంసీ చైర్మన్ విరుపాక శ్రీనివాస్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# అఖండ భారతావని నినాదాన్ని ఎలుగెత్తి చాటిన నిజమైన దేశభక్తుడు జన సంఘ్ వ్యవస్థాపకులు శ్యాంప్రసాద్ ముఖర్జీ

- **జిల్లా బిజెపి మాజీ అధ్యక్షులు బొక్క నరసింహా రెడ్డి**






కందుకూరు,జూన్ 23 (నగర నిజం) :అఖండ భారతావని నినాదాన్ని ఎలుగెత్తి చాటిన నిజమైన దేశభక్తుడు జన సంఘం వ్యవస్థాపకులు శ్యాంప్రసాద్ ముఖర్జీ అని భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి అన్నారు.శ్యామా ప్రసాద్ ముఖర్జీ త్యాగం మరవరానిదని తెలిపారు.సోమవారం కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నిమ్మ అంజిరెడ్డి ఆద్వర్యంలో శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు జిల్లా పార్టీ అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ ఆదేశాల మేరకు లక్ష్యం కోసం లక్ష చెట్లు కార్యక్రమంలో భాగంగా నిర్వహించినటువంటి దేశీయ చెట్ల మొక్కలను నాటే కార్యక్రమానికి హాజరై శ్యామ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందేల శ్రీరాములు యాదవ్,బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పాపయ్య గౌడ్,రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డిలతో కలసి కందుకూరు మండల కేంద్రంలో పార్టీ కార్యాలయం ప్రారంభించారు.అనంతరం పార్టీ నాయకులతో కలసి మొక్కలను నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,జనసంఘ వ్యవస్థాపకులు శ్యాం ప్రసాద్ ముఖర్జీ అని,ఆయన ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ అభివృద్ధికి నాయకులు,కార్యకర్తలు కృషి చేయాలని కోరారు.మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో మొక్కలు నాటే కార్యక్రమం చెపట్టారు.ఈకార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు తేరటి లక్ష్మణ్ ముదిరాజ్,జిట్టా రాజేందర్ రెడ్డి,పల్లె కృష్ణ గౌడ్,సాధ మల్లారెడ్డి,జగదీశ్వర్ రెడ్డి,పున్న బిక్షపతి,దేశం సత్తిరెడ్డి,ముచ్చర్ల మాజీ ఎంపిటిసి బక్క మల్లేష్,గౌర ప్రభాకర్, నల్లబోలు నరసింహారెడ్డి,కృష్ణారెడ్డి, సోమరాజు వెంకటేష్,సురసాని భూమి రెడ్డి, రవీందర్ ముదిరాజ్,చిలుకల రఘునందన్, నరసింహ,ఢిల్లీ అనిల్,రామకృష్ణ,గణేష్, మల్లేష్ ,చెన్నయ్య,భాస్కర్,పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కాళేశ్వరం అవినీతి నుండి బయటపడేందుకు బీఆర్ఎస్ నేతలు అపసోపాలు

- **బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు డాక్టర్ ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్**



హైదరాబాద్ జూన్ 23 (నగరనిజం న్యూస్)కాళేశ్వరం అవినీతి నుండి బయటపడేందుకు బీఆర్ఎస్ నేతలు అపసోపాలు పడుతున్నారని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు డాక్టర్ ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు.సోమవారం పార్టీ రాష్ట్ర కార్యాలయం లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ బీఆర్ఎస్ నేతలారా....కాళేశ్వరం ఎంత డొల్ల ప్రాజెక్టో ఎన్డీఎస్ఏ నివేదికను చదివి తెలుసుకోండిఐఐటిలో చదువుకున్న అత్యున్నత మేధావులు, నిపుణుల బృందం కాళేశ్వరం సందర్శించి లోపాలను ఎత్తి చూపిందికాళేశ్వరంలో జరిగిన అక్రమాలు, నాణ్యతా లోపాలు, మొరాయించిన మోటార్లు, ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎన్డీఎస్ఏ స్పష్టంగా చెప్పిందన్నారు.అయినా ఎన్డీఎస్ఏ నివేదికను బీఆర్ఎస్ నేతలు తప్పుపట్టడాన్ని ఖండిస్తున్నాపీసీ ఘోష్ కమిషన్ విచారణ సందర్భంగా బీఆర్ఎస్ నేతలు కారుకూతలు కూశారు,బీఆర్ఎస్ నేతల అవినీతిని బీజేపీ పార్టీ వదిలిపెట్టే ప్రసక్తే లేదుకాళేశ్వరంపై సీబీఐ విచారణ జరగాలని రాహుల్ గాంధీ చెప్పిన మాటలను మార్చిపోయారాఅసెంబ్లీలోపల, బయట కూడా సీఎం, మంత్రులు కాళేశ్వరం అవినీతిపై మాట్లాడారు కదా?పీసీ ఘోష్ కమిషన్ విచారణను నీరుగార్చేందుకు కుట్ర జరుగుతోందని ఆరోపించారు.బీఆర్ఎస్ చేసిన తప్పులకు శిక్ష అనుభవించక తప్పదుకాళేశ్వరంపై సీబీఐ విచారణ కోరుతూ కేంద్రానికి లేఖ రాయాలని డాక్టర్ ఎన్వీఎస్ఎస్ ప్రబాకర్ డిమాండ్ చేసారు.

# సి.సి. రోడ్డునిర్మాణం, డ్రైనేజ్ మెయింటెనెన్స్ కొరకు మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, జూన్ ,23,(నగరనిజం): మున్సిపల్ పరిధిలోని తొమ్మిదవ పదవ వార్డులో గతంలో సాంక్షన్ అయినా సీసీ రోడ్ల నిర్మాణం చేయాలని టిఆర్ఎస్ సీనియర్ నాయకులు కళ్యాణ్ కార్ నర్సింగ్ లతో కలిసి సోమవారం మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్యకు వినతి పత్రం అందజేశారు. సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ తొమ్మిదవ, పదవ వార్డులో గతంలో సీసీ రోడ్ల నిర్మాణం కొరకు బడ్జెట్ విడుదలైంది కానీ నేటికీ కూడా రోడ్ల నిర్మాణం పనులు ప్రారంభించలేదు. ఇట్టి రోడ్డు 9వ, 10వ వార్డు మరియు ఎస్.సి కాలనికి పోవు రోడ్డు అయినందున మరియు ఇట్టి రోడ్డు నిత్యం ప్రజలతో రద్దీగా ఉండే రోడ్డు అయినందున సి.సి. రోడ్డు పనులు త్వరితగతిన పూర్తి చేయగలరని, వర్షాకాలం కావడం వల్ల రోడ్డుపైన వర్షపు నీళ్లతో బురద మాయమై మెయింటెనెన్స్ లో బాగు చేయాల్సినటువంటి సిసి రోడ్లను చేయకుండా వదిలేయడం వల్ల సీజనల్ వ్యాధికి ప్రజల గురవుతున్నారని, త్వరగా వార్డులో రోడ్డు పనులు ప్రారంభం చేసి అక్కడక్కడ సరిగా లేని మురికినీటి కాలువలను కూడా బాగు చేసి కాలనీవాసుల సమస్యలు పరిష్కరించాలని అన్నారు.ఇట్టి రోడ్డు మెయిన్ రోడ్డు నుండి వస్తుండగా పాత కూరగాయల మర్కెట్ వద్ద రోడ్డు వెడల్పు చాలా చిన్నదిగా ఉన్నందున ప్రజల రాకపోకలకు ఇబ్బందులకు గురిఅవుతున్నారు. కావున ఇట్టి రోడ్డును కొంచం వెడల్పుగా చేయగలరని కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు మనోహర్ ,ఉప్పల శ్రీనివాస్, నర్సింలు ,నాయిని రాములు, మేర శ్రీనివాస్ ,మల్లారెడ్డి, శంకర్ ,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ డ్రగ్స్ వ్యతిరేక పోరాటంలో మొక్కలు నాటిన కార్యక్రమం



మర్కుక్ మండలం, జూన్,23,(నగర నిజం): మండల కేంద్రంలోని సిపి మేడం ఆదేశాల మేరకు తెలంగాణ డ్రగ్స్ వ్యతిరేక పోరాటంలో భాగంగా గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ స్కూల్ నందు హరితవనం ప్రోగ్రాం నిర్వహిస్తూ, స్కూల్ పిల్లలకి డ్రగ్స్ యొక్క వ్యసనాలు దుష్ప్రభావాలు వంటి వాటి గురించి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సై దామోదర్, పోలీస్ సిబ్బంది, జెడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు వెంకటేష్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరం నియోజకవర్గంలో మరోసారి గులాబి జెండా ఎగిరే సమయంవచ్చింది

- **మహేశ్వరం నియోజకవర్గ కార్యదర్శి సామ మహేందర్ రెడ్డి**



కందుకూరు,జూన్ 23 (నగర నిజం) : మహేశ్వరం నియోజకవర్గంలో గులాబీ జెండా మరోసారి ఎగిరే సమయం వచ్చిందని నియోజకవర్గ కార్యదర్శి సామ మహేందర్ రెడ్డి అన్నారు.మహేశ్వరం గడ్డపై బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలంతా సైనికుల్లా ముందుకు రావాలని,త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోని ప్రతి ఊర్లో గులాబీ జెండా ఎగురవేసెందుకు కార్యకర్తలు,నాయకులు కృషి చేయాలని ఆయన సూచించారు.రైతు బంధు,24 గంటల ఉచిత కరెంటు,డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు,కల్యాణ లక్ష్మి వంటి పథకాలు గతంలో బిఆర్ఎస్ హయాంలోనే సాధ్యమయ్యాయని ఈ విషయం ప్రజలకు గుర్తుకు ఉందన్నారు.ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం మాటలతో మోసం చేసిందని,6 గ్యారంటీలు పేరిట 420 హామీలను ఇచ్చి ప్రజలను నమ్మించి మోసంచేసిందని ఆయన దుయ్యబట్టారు.ఇప్పుడు ప్రజలు పూర్తిగా నమ్మకం కోల్పోయారన్నారు.చైతన్యవంతమైన మహేశ్వరం నియోజకవర్గం గడ్డపై ప్రజలు తిరిగి గులాబీ జెండాలను గ్రామ గ్రామాన ఎగురావేయాలని కోరుకుంటున్నారని తెలిపారు.కాంగ్రెస్ మాటల మాయలో పడిన ప్రజలు మోసపోయామని గ్రహించి నిజం తెలుసుకొని వచ్చే స్థానిక ఎన్నికల్లో ప్రజలు, బిఆర్ఎస్ కార్యకర్తలందరూ ఒక్కటై,కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పేలా ప్రజా తీర్పు తీసుకురావాలని ఆయన కోరారు.

# ప్రభుత్వ భూములను కాపాడాలని రంగా రెడ్డి జిల్ల కలెక్టర్ నారాయణ రెడ్డికి తోల్కట్ట గ్రామస్తులు కోరారు.



మొయినాబాద్, జూన్ 23(నగర నిజం): మండల వరిధిలోని తోల్కట్ట గ్రామంలో ప్రభుత్వం భూములను కాపాడాలని సోమవారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డిని తోల కట్ట గ్రామస్తులు ప్రభుత్వ భూములు కాపాడాలని వినతివత్రం అందజేశారు. ఈ సందర్భంగా తోల్కట్ట గ్రామంలో సర్వే నెంబర్ 143, 108, 155, 124, 135, 134, 107లలో పూర్తిగా ప్రభుత్వ భూములు అని 1954 నుంచి ధరణి వరకు ప్రభుత్వ భూములుగానే గుర్తిస్తు వస్తున్నారని తెలిపారు. దరణి వచ్చిన తరువాత కొన్ని సర్వే నెంబర్లు 107, 124, 135 అక్రమంగా వట్టాలుగా మార్చుకోవడం జరిగిందని మిగతా నెంబర్లు కబ్జాకు గురికావడం జరుగుతుందని కలెక్టర్కు విన్నవించారు. వీటికి సంబంధించి పూర్తి వివరాలు మండల, తలసీల్దార్, ఆర్డీవో, జిల్లా అధికారులకు ఎన్నోసార్లు ఫిర్యాదులు చేసిన ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ఇప్పటికైనా కలెక్టర్ చోరవ తీసుకోని ప్రభుత్వ భూములను కాపాడాలని కోరారు. కలెక్టర్ను కలిసిన వారిలో శివశంకర్ గౌడ్, మల్లేష్, అంజయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగ కు రాష్ట్ర కాంగ్రెస్ నేత జెల్లపల్లి నరేందర్ అభినందనలు

- **పద్మశ్రీ అవార్డు అందుకున్న నేపథ్యంలో మందకృష్ణ తో పాటు ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్న నరేందర్, శంషాబాద్ ఎమ్మార్పీఎస్ నేతలు**



రాజేంద్రనగర్, జూన్ 23(నగరనిజం ప్రతినిధి):వర్గీకరణ సాధన కోసం మూడు దశాబ్దాల పాటు అలుపెరుగని పోరాటం సాధించిన మందకృష్ణ మాదిగ పద్మశ్రీ అవార్డు అందుకోవడం మాదిగ జాతికే గర్వకారణమని రాష్ట్ర కాంగ్రెస్ నేత జెల్లపల్లి నరేందర్ అభిప్రాయపడ్డారు. వర్గీకరణ లక్ష్యసాధన కోసం మూడు దశాబ్దాల పాటు రాజీలేని పోరాటం చేసి లక్ష్యాన్ని సాధించిన ఘనత మందకృష్ణ మాదిగకు దక్కుతుందన్నారు. ఇటీవల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా మందకృష్ణ మాదిగ పద్మశ్రీ అవార్డును అందుకున్న నేపథ్యంలో సోమవారం నాడు పీసీసీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జెల్లపల్లి నరేందర్ తో పాటు శంషాబాద్ మున్సిపల్ సాతంరాయి గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ నేతలు యాదయ్య, మల్లేష్ తదితరులు మందకృష్ణ మాదిగను మర్యాదపూర్వకంగా కలుసుకొని అభినందించారు. ఈ మేరకు హైదరాబాద్ లోని మందకృష్ణ మాదిగ నివాసానికి వెళ్లిన నేతలు.... పద్మశ్రీ అవార్డు అందుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సామాజిక న్యాయం కోసం మూడు దశాబ్దాల పాటు సుదీర్ఘంగా పోరాటం సాగిన చరిత్ర దేశంలో మరొకటి లేదని నరేందర్ గుర్తు చేశారు. మూడు దశాబ్దాల పాటు వర్గీకరణ కోసం అలుపెరుగని పోరాటం చేసిన మందకృష్ణ మాదిగ చివరికి లక్ష్యాన్ని ముద్దాడడం చారిత్రాత్మక ఘట్టమన్నారు. ఈ క్రమంలో సామాజిక ఉద్యమ నేతగా మందకృష్ణ మాదిగను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం ఆయనకు పద్మశ్రీ అవార్డును ప్రకటించడం అభినందనీయం అన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా పద్మశ్రీ అవార్డు అందుకున్న మందకృష్ణ మాదిగ మాదిగ జాతికే గర్వకారణంగా నిలిచారని జెల్లపల్లి నరేందర్ కొనియాడారు. ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ కు అభినందనలు తెలిపిన నేతలు మరోవైపు ఇటీవల కాంగ్రెస్ ఎమ్మెల్సీగా ఎన్నికైన పార్టీ సీనియర్ నేత అద్దంకి దయాకర్ ను సైతం జెల్లపల్లి నరేందర్ తోపాటు ఎమ్మార్పీఎస్ నేతలు యాదయ్య, మల్లేష్ తదితరులు మర్యాదపూర్వకంగా కలుసుకొని అభినందనలు తెలియజేశారు.

# మినిస్టర్ క్వార్టర్ లో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిసిన గజ్వేల్ నియోజకవర్గం చైర్మన్లు



గజ్వేల్ నియోజకవర్గం, జూన్ ,23,(నగర నిజం): మినిస్టర్ క్వార్టర్ లో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిసిన గజ్వేల్ , కొండపాక ,వంటిమామిడి, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, వైస్ చైర్మన్ లు, వంటేరు నరెంధర్ రెడ్డి, విరుపాక శ్రీనివాస్ రెడ్డి, మోహన్, సర్దార్ ఖాన్, ప్రభాకర్ గుప్తా కలిశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గంలో రాబోయే స్థానిక ఎన్నికలు, మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ని బలోపేతం చేయాలని , ప్రభుత్వం అమలు చేసిన పథకాలను ప్రజలకు వివరించాలని అన్నారు. నిరంతరం నాయకులకు, కార్యకర్తలకు, అందుబాటులో ఉండి పార్టీ ఎదుగుదల కొరకు పని చేయాలని ఆయన కోరారు

# టీబీ ముక్త్ భారత్ అభియాన్‌లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

## - బీజేపీ సీనియర్ నేత ఉమామహేశ్వరి రెడ్డి-

- రాజేంద్రనగర్ పాండు రెండో నగర్‌లో టీబీ ముక్తభారత్ అభియాన్
- ప్రధాని మోడీ పిలుపుమేరకు జనహిత వెల్ఫేర్ సొసైటీ సహకారంతో టీబీ వైద్య శిబిరం







రాజేంద్రనగర్, జూన్ 23(నగరనిజం ప్రతినిధి): ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపుమేరకు ఈ ఏడాది భారతదేశంలో టీబీ వ్యాధి నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని భారతీయ జనతా పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం సీనియర్ నాయకురాలు ఉమామహేశ్వరి రెడ్డి పిలుపునిచ్చారు. టీబీ లక్షణాలు ఉంటే వెంటనే పరీక్షలు నిర్వహించుకొని ప్రాథమిక దశలోనే వ్యాధిని అరికట్టడానికి కృషి చేయాలన్నారు. టీబీ ముక్త భారత్ అభియాన్ -2025 అనే నినాదంతో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం నాడు రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ తో పాటు పాండురంగా నగర్ ప్రాంతాల్లో టీబీ నిర్ధారణ కోసం ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. జనహిత వెల్ఫేర్ సొసైటీ సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో దాదాపు 200 మంది బస్తీ వాసులు టీబీ (క్షయ) వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకున్నారు. ఈ మేరకు స్పటమ్ టెస్ట్, జస్ట్ ఎక్స్ రే, హెచ్ఐవి టెస్ట్, రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భారతీయ జనతా పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం సీనియర్ నాయకురాలు ఉమామహేశ్వరి రెడ్డి.... ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపు మేరకు టీబీ ముక్తి భారత్ అభియాన్ -2025 కోసం ప్రతి ఒక్క పౌరుడు కృషి చేయాలని సూచించారు. వ్యాధి ముదిరాక బాధపడే కన్నా ప్రాథమిక దశలోనే క్షయ వ్యాధిని గుర్తిస్తే చికిత్స ద్వారా నయం చేయవచ్చునని ఉమామహేశ్వర్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఎందరో అమాయకులు క్షయ వ్యాధి బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే దేశంలో క్షయ వ్యాధి నిర్మూలన కోసం కేంద్ర ప్రభుత్వం సంకల్పం తీసుకుందని చెప్పారు. ఇందుకోసం టీబీ ముక్తి భారత్ అభియాన్ 2025 అనే నినాదంతో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపునిచ్చారని ఉమామహేశ్వర్ రెడ్డి గుర్తు చేశారు. ప్రధాని ఇచ్చిన సంకల్పంతో క్షయ వ్యాధి నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ కంకణ బద్ధలు కావాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమా మహేశ్వరి రెడ్డి తో పాటు డాక్టర్ అరుణ, డాక్టర్ జాఫర్, నరేష్ కుమార్, రహీం మధుబని, తమ్మి, కిరణ్ కుమార్, హనుమంతరావు, గీతాలు, ఐసిటిసిలు, ఆశా వర్కర్ల తోపాటు నర్సులు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# శంషాబాద్ మండల్ సీపీఐ కార్యదర్శిగా నర్రాగిరి ఏకగ్రీవ ఎంపిక

- ముచ్చటగా మూడోసారి మండల కార్యదర్శిగా ఎంపికైన నర్రాగిరి
- శంషాబాద్ మండల మహాసభలో నర్రాగిరిని ఎంపిక
- గిరికి పలువురు పార్టీ జిల్లా నేతల అభినందనలు





రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ మండలం సీపీఐ కార్యదర్శిగా నర్రా గిరి మరోసారి. నర్రాగిరి శంషాబాద్ మండల కార్యదర్శిగా ఎంపిక కావడం ముచ్చటగా ఇది మూడోసారి కావడం విశేషం. శంషాబాద్ మండల మహాసభ సందర్భంగా నర్రా గిరిని ఏకగ్రీవంగా మండల కార్యదర్శిగా ఎన్నుకున్నట్లు ఆ పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు ప్రకటించారు. రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ లో సీపీఐ మండల కార్యదర్శి నర్రా గిరి అధ్యక్షతన నిర్వహించిన మండల మహాసభకు పార్టీ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య తో పాటు పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ మేరకు నర్రా గిరిని మరోసారి మండల కార్యదర్శిగా శంషాబాద్ మండలం మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పార్టీ జిల్లా అధ్యక్షుడు పాలమాకుల జంగయ్య, రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు ప్రకటించారు. నర్రాగిరి మండల కార్యదర్శిగా ఎంపిక కావడం వరుసగా ఇది మూడోసారి కావడం విశేషం. ఈ సందర్భంగా మాట్లాడిన నర్రా గిరి... వరుసగా మూడోసారి తనను మండల కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు మండల మహాసభ తో పాటు పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు కు కృతజ్ఞతలు చెప్పారు. గడిచిన ఐదు సంవత్సరాలుగా శంషాబాద్ మండలంలో పార్టీని బలోపేతం చేయడానికి తన వంతు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో తన పై ఎంతో నమ్మకం ఉంచి వరుసగా మూడోసారి తనకు మండల కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు. పార్టీ అధిష్టానం తన పై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిరుపేదల సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తానని నర్రా గిరి ప్రకటించారు. శంషాబాద్ మండలంలో ఇండ్లు లేని నిరుపేదలను చేరదీసి ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేయించడానికి భూ పోరాటాలు సాగిస్తామని స్పష్టం చేశారు. నర్రాగిరికి పాలమాకుల జంగయ్య, పానుగంటి పర్వతాలు అభినందనలు సీపీఐ శంషాబాద్ మండల కార్యదర్శిగా వరుసగా మూడోసారి ఎంపికైన నర్రా గిరిని ఆ పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య తోపాటు రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు అభినందించారు. ఈ బాధ్యతలతో శంషాబాద్ మండలంలో పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు.

# బిఆర్ఎస్‌కు దమ్ముంటే స్థానిక సంస్థల్లో గెలిచి చూపించాలి

- అవసరం తీరాక రాఘవేందర్ రెడ్డి సొంతగూటికి చేరడం అత్యంత దుర్మార్గం
- బిఆర్ఎస్ పార్టీపై తీవ్రంగా మండిపడ్డ మాజీ సర్పంచ్ వి మల్లేష్ యాదవ్



మహేశ్వరం, జూన్ 23, (నగరనిజం) :అవసరానికి కాంగ్రెస్ లో చేరి అవసరం తీరాక బిఆర్ఎస్ పార్టీలో చేరడం అత్యంత దుర్మార్గమైన చర్య అని మన్ సాన్ పల్లి మాజీ సర్పంచ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు వి మల్లేష్ యాదవ్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు ఏర్పుల శ్రీశైలం తీవ్రంగా మండిపడ్డారు. మహేశ్వరం మండలం కేంద్రంలోని వత్తుల రఘుపతి కాంప్లెక్స్ లో సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక మతిభ్రమించి బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఏం మాట్లాడుతున్నారో వారికే తెలియకుండా మాట్లాడుతున్నారని వారు ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీకి దమ్ముంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచి చూపించాలని వారు సవాల్ విసిరారు. మన్ సాన్ పల్లి గ్రామపంచాయతీ కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉన్న విషయం మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కి తెలియదా అని వారు ప్రశ్నించారు. వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా ఏంటో గెలిచి చూపిస్తామని వారు బిఆర్ఎస్ పార్టీకి సవాల్ విసిరారు. మర్యాద రాఘవేందర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీలో ఉన్నప్పుడు మన్ సాన్ పల్లి గ్రామ అభివృద్ధికి ఏమి సహకరించారో నిరూపించాలని వారు ప్రశ్నించారు. తనస్వార్థం కోసం కాంగ్రెస్ పార్టీలో చేరిందని వారు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వత్తుల రఘుపతి, కంది రమేష్, నర్సింహ్మ యాదవ్, మురళీధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ కవర్‌లను పూర్తిగా నిషేదించాలి



చౌటుప్పల్ జూన్ 23 (నగర నిజం) : చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామంలో జ్యూట్ బ్యాగుల జ్యూట్ జనపనార ఉత్పత్తుల ప్రదర్శన జరిగింది. 21 రకాల క్యాన్సర్ వ్యాధులు అరికట్టాలని ప్లాస్టిక్ ను పూర్తిగా నిషేధించాలని పర్యావరణం జూట్ బ్యాగులు పేపర్ బ్యాగులు క్లాత్ బ్యాగ్స్ వాడాలని పెరికె ఫౌండేషన్ చైర్మన్ పెరికె వర ప్రసాదరావు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జ్యూట్ బాక్స్ డిస్ప్లే కార్యక్రమాన్ని పెరికె ఫౌండేషన్ చైర్మన్ పెరికె వరప్రసాదరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ ఆధ్వర్యంలో జ్యూట్ బాక్స్ నేర్పించిన మహిళలకు పర్యావరణ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బోయ రమేష్, బోయ ప్రవీణ్,మనీ ఎంటర్ప్రైజెస్ ఎండి శైలజ, శోభ,సంపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి జిల్లాలో అక్రమంగా నివసిస్తున్న రోహింగ్యాలను అరెస్టు చేయాలి



చౌటుప్పల్ జూన్ 23 (నగర నిజం) : తెలంగాణ రాష్ట్రంలోని యాదాద్రి భువనగిరి జిల్లాలో అక్రమంగా నివసిస్తున్న రోహింగ్యాలు తలదాచుకొని ఉంటున్నారు. ఇలాంటి సంఘ విద్రోహులను వెంటనే అరెస్టు జైలుకు పంపాలని శివసేన పార్టీ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బాతరాజు వెంకటేష్, పూస శ్రీనివాస్ డిమాండ్ చేస్తూ చౌటుప్పల్ స్థానిక ఎ.సి.పి పటోళ్ళ మధు సూదన్ రెడ్డికి వినతి పత్రం ఇచ్చారు. ఇతర దేశాల నుండి వచ్చిన రోహింగ్యాలు మన భారత దేశం లో విధ్వంసాలకు పాల్పడుతున్నారని దేశ భక్తులు కూడా గమనించి పోలీస్ లకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమములో రాంపాక మహేష్ కుమార్, గందమల్ల ముత్యాలు, కార్యాలయ ప్రముఖ్ అన్నెబోయిన శివ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ అధ్యక్షుడు ఏ.రణధీర్ గౌడ్ ఆధ్వర్యంలో శామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ సందర్భంగా మొక్కలు నాటుతున్న మాజీ ఎంపీటీసీలు ఏ.నరసింహ గౌడ్, ఎర్రవేల్లి ప్రసన్న నాగరాజు చారి





షాద్నగర్ ప్రతినిధి జూన్ 23, నగరనిజం: కొత్తూరు మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు అమడపురం రణధీర్ గౌడ్ గారి ఆధ్వర్యంలో మున్సిపాలిటీలో గల బూతులలో ప్రతి బూతులో మొక్కలు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కొత్తూరు మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు అమడపురం రణధీర్ గౌడ్ మాట్లాడుతూ భారతీయ జన సంఘ్ ను స్థాపించిన మార్గదర్శి అఖండ భారతమే ఆదర్శంగా దేశ ప్రజల సంఘటితమే సిద్ధాంతంగా పనిచేసిన వ్యక్తి ఏక్ దేశ్ మే దో విధాన్, దో ప్రధాన్, దో నిశాన్ నహి చలేగా అని నినదించిన ధైర్యశాలి. జాతీయ భావజాల నిర్మాణమే పరమావధిగా మున్సిపాలిటీ కేంద్రంలో గల 27,28,29వ బూతుల్లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. మహబూబ్నగర్ బిజెపి పార్లమెంట్ కో కన్వీనర్ అమడపురం నరసింహ గౌడ్ మరియు కొత్తూరు మున్సిపాలిటీ మాజీ అధ్యక్షులు ఎర్రవెల్లి నాగరాచారి,పిట్టల శేఖర్ గౌడ్, బొడ్డు జగన్ ,కోస్గి మల్లేష్ ,ఏనుగు విజయభాస్కర్ రెడ్డి ,నాగని సురేందర్ ,అరవింద్ ,శివకుమార్ ,సందీప్ సింగ్,వడ్ల ప్రభాకర్ ,సురేష్ గౌడ్ ,సతీష్,రాజు నాయక్ ,రాబిన్ సింగ్ ,కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మరిగూడలో త్రాగునీటి పైప్ లైన్ పనులకు శంకుస్థాపన చేసిన చైర్ పర్సన్ లావణ్య దేవేందర్ యాదవ్



షాద్నగర్ ప్రతినిధి జూన్ 23 నగర నిజం కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు కౌన్సిలర్ పీర్లగూడెం మాధవి గోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో కుమ్మరిగూడలోని కుమ్మరి అశోక్ ఇంటి నుండి పిచ్చకుంట్ల అరుణ ఇంటి వరకు త్రాగునీటి పైప్ లైన్ పనులను కొత్తూరు మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ సోమవారం నాడు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ డోలి రవీందర్, కౌన్సిలర్లు జె.అనిత శ్రీనివాస్ గౌడ్,పి.సోమ్లా నాయక్,బి ప్రసన్నలత యాదయ్య, శంషాబాద్ ఆనంద,కుమ్మరి వెంకటయ్య,కుమ్మరి ఆంజనేయులు, పీర్లగూడెం శ్రీశైలం, కుమ్మరి వెంకటేష్, బండారి రామకృష్ణ,పీర్లగూడెం లక్ష్మయ్య,గొల్లూరి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# టిపీసీసీ ప్రధాన కార్యదర్శి నాగా సీతారాములుకు సన్మానం



ఖమ్మం: జూన్ 23, ( నగర నిజం బ్యూరో):నాగా సీతారాములు ఇటీవల టిపీసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా సోమవారం వారి నివాసంలో కోయగూడెం ఎస్టీ సంఘ కాంగ్రెస్ నాయకులు సీతారాములు ను శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం వారు మాట్లాడుతూ.. పార్టీలో ఎన్నో ఏళ్లుగా కష్టపడి పనిచేసిన బడుగు బలహీన వర్గాల వ్యక్తి, అందరికి అందుబాటులో ఉండే నికార్సైన కాంగ్రెస్ వాది నాగా సీతారాములు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాలోత్ మోహన్ మాలోత్ రమేష్ మాలోత్ మంగ్యా,కంగాల కోటేశ్వరరావు వజ్జా శ్రీనివాసులు, కంగాల శ్రీనివాసరావు, సోలం రామయ్య సోలం రామకృష్ణ సోలం కిరణ్ దోమసరి వెంకటేశ్వర్లు ఈసం పాపారావు, కంగాల జాన్ వాదే నవీన్ వాదే సర్వేశ్వరరావు బానోత్ శివ తాటి కృష్ణ మరియు తదితరులు పాల్గొన్నారు.



# మరణించిన వారి కుటుంబాలకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆర్థిక సహాయం అందించారు

- నేలకొండపల్లి మండలం లో ఇటీవల మరణించిన వారి కుటుంబాలకు పది వేలు అందజేత
- మృతుల కుటుంబాలకు సాయం అందించి అండగా ఉంటామని హామీ ఇచ్చిన స్థానిక కాంగ్రెస్ నాయకులు



నేలకొండపల్లి మండలంలోని చెన్నారం, ముఠాపురం, నేలకొండపల్లి, బుద్దారం, చెరువుమాదారం,అజయ్ తండా,మంగాపురం తండా, నాచేపల్లి, బోదులబండ,అనాసాగరం,సుర్దేపల్లి గ్రామాల్లో ఇటీవల మరణించిన వారి కుటుంబాలకు రెవెన్యూ, గృహ నిర్మాణ,సమాచార శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి పది వేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు పది వేల సహాయాన్ని మృతుల కుటుంబాలకు అందజేశారు.మృతి చెందిన వారి కుటుంబాలకు అండగా ఉంటామని వారిని అన్ని విధాలుగా ఆదుకుంటామని వారు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు,ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన పాలకవర్గాన్ని ఘన సన్మానం



ఖమ్మం: జూన్ 23, ( నగర నిజం బ్యూరో ):ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన పాలకవర్గాన్ని ఖమ్మం నగర ఆర్యవైశ్య సంఘం మహాసభ తరపున అధ్యక్షులు గుమ్మడవెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రమాణ స్వీకారం చేసిన జిల్లా అధ్యక్షులు పసుమర్తి చంద్రరావు ప్రధాన కార్యదర్శి గోళ్ళ రాధాకృష్ణమూర్తి మరియు వనమా కిరణ్ కుమార్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పాల్వాయి వెంకటేశ్వరరావు ఉపాధ్యక్షులు నూకల శ్రీనివాస్ , వీరవల్లి రాజేష్ సమన్వయకర్త చారుగొండ లక్ష్మీ నరసింహారావు సంయుక్త కార్యదర్శి పాల్వాయి సీతయ్య మహిళా విభాగం అధ్యక్షురాలు దోసపాటి సంధ్యారాణి అధికార ప్రతినిధి చలవాది నగేష్ లీగల్ సెల్ కమిటీ చైర్మన్ కొత్త వెంకటేశ్వరరావు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ కల్వకుంట్ల గోపాలరావు హెల్త్ వెల్ఫేర్ కమిటీ అధ్యక్షులు పసుమర్తి లక్ష్మణరావు చిరు వ్యాపార సంఘ అధ్యక్షులు మిట్టపల్లి రవికుమార్ మీడియా విభాగం చైర్మన్ కొత్తూరు రమేష్ వాసవి సేవాదళ్ విభాగం చైర్మన్ పబ్బతి ప్రదీప్ కుమార్ డి ఆర్ . డి పి సి రావు , లను ఘనంగా సన్మానించడం జరిగినది . ఈ కార్యక్రమం కు నగర అధ్యక్షులు గుమ్మడవెల్లి శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి రాయపూడి రవికుమార్ కోశాధికారి రాయపూడి జయరాం ఊటూరి లక్ష్మీనరసింహారావు గుంటుపల్లి దివాకర్ గుప్తా బూర్లే పుల్లారావు గౌరవ సలహాదారులు చిన్ని కృష్ణారావు వెన్నెమురి వెంకట సుబ్బారావు కందిబండ వేణుగోపాల్ కురివెళ్ల గోపాలకృష్ణమూర్తి వేంశెట్టి మోహన్ రావు బూర్ల లక్ష్మీనారాయణ వల్లాల యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

# 1219 మార్కులతో సత్తా చాటినా విద్యార్థి జ్యోష్ణ..



చౌడాపూర్ మండల ప్రతినిధి జూన్ 23(నగర నిజం):మండల పరిధిలోని మక్తా వెంకటపూర్ తండా నివాసి అయినా జరుప్లా భోప్య,బుజ్జి బాయి రెండో కుమార్తె జరుప్లా జ్యోష్ణ జూన్ 3వ తేదీన వెలువడిన ఐఐటీ జేఈఈ మెయిన్స్ పరీక్షల ఫలితాల్లో 1219 మార్కులతో స్టేట్ ర్యాంకు సత్తా చాటింది.జ్యోష్ణ విద్యాభ్యాసం బండేల్కిచెర్ల ఆశ్రమ పాఠశాల పదవ తరగతిలో మంచి మార్కులతో పూర్తి చేసి నల్గొండ జిల్లా దేవరకొండ మండల కేంద్రంలో గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో ఇంటర్ పూర్తి చేసింది.ఇంటర్ ఫలితాల్లో వంద శాతం మార్కులతో స్టేట్ ర్యాంకు రావడం సంతోషదాయకం అని జ్యోష్ణ తల్లిదండ్రులు చదువు చెప్పిన ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.వేసవికాలంలో ఏ కోచింగ్ శిక్షణా లేకుండా ఉపాధ్యాయుల సహకారంతో ఐఐటీ జేఈఈ మెయిన్స్ పరీక్షకు 1219 స్టేట్ ర్యాంకు సత్తా చాటుకున్న జ్యోష్ణకు ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో ఖరగ్పూర్ ఐఐటీ పాఠశాలలో సీటు రావడం జరిగింది.తల్లిదండ్రుల జీవనం మహారాష్ట్ర రాష్ట్రంలో వలస కార్మిక కూలీగా పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు.తండ్రి ఎన్నో సవాళ్లను ఎదుర్కుంటూ తన యొక్క ముగ్గురు కూతుళ్లను చదివించుకుంటున్నాడు.రవి నాయక్ వీఆర్వో,జరుపుల రవి పోలీస్,జరుపుల వెంకట్ నాయక్,మాజీ సర్పంచ్,పులి రాములు,జరుపుల అంజు నాయక్,శివా పవార్,సంజు పోస్ట్ మెన్,రాహుల్ పోలీస్,జరుపుల రమేష్,జరుపుల శ్రీను నాయక్ నాలుగు సంవత్సరాల కోర్సుకు తనకు కావాల్సిన మెటీరియల్ను అందించడానికి ముందుకు వచ్చారు.

# దేవరకద్ర,కౌకుంట్ల మండలాలలో ఫీజుల మోత మోగిస్తున్న ప్రైవేట్ పాఠశాలలు

- యూనిఫాం,పుస్తకాలు అమ్ముతూ దుకాణాలను తలపిస్తున్న పాఠశాలలు
- విద్య హక్కు చట్టం ప్రకారం 25% ఉచిత సీట్లు కేటాయించని యజమాన్యాలు
- నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాలలపై విద్యాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్




జూన్ 23,(నగరనిజం ప్రతినిధి)మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర,కౌకుంట్ల మండలాలకు చెందిన ప్రైవేట్ పాఠశాలలు ఫీజుల మోత మోగిస్తున్నారు.కూలి,నాలి పనులు చేసుకుంటూ,పిల్లలను చదివించాలనే తల్లిదండ్రులు ఫీజులు కట్టలేక చితికిపోతున్నారు. ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు ప్రతి సంవత్సరం అధికంగా ఫీజులు పెంచడం వలన నిరుపేద,మధ్యతరగతి ప్రజలకు పెనుభారంగా మారింది.ఒక్క రూపాయి తక్కువ చేయకుండా ముక్కు పిండి ఫీజులు వసూలు చేస్తున్నారు.ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ప్రైవేట్ పాఠశాలలు ఫీజులు వసూలు చేస్తున్న,విద్యా అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. దుకాణాలను తలపిస్తున్న ప్రైవేట్ పాఠశాలలు:యూనిఫాం పుస్తకాలు,టై బెల్టులు,నోట్ బుక్స్ తమ పాఠశాలలోనే కొనాలని విద్యార్థుల తల్లిదండ్రులపై ఒత్తిడి చేస్తున్నారు.దీంతో పాఠశాలలు దుకాణాలను తలపిస్తున్నాయి. విద్యా హక్కు చట్టం -2009 నిబంధనలు పాటించని యజమాన్యాలు:ప్రైవేటు పాఠశాలల్లో ఎస్సీ,ఎస్టీ బీసీలకు చెందిన నిరుపేద విద్యార్థులకు విద్యా హక్కు చట్టం ప్రకారం 25% విద్యార్థులకు ఉచిత విద్యను అందించాలి.కానీ చాలా పాఠశాలల్లో ఉచిత విద్యను అందించడం లేదు. కావున ఇప్పటికైనా విద్యాధికారులు స్పందించి,నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

# తమ స్వంత ఖర్చులతో టెలివిజన్,పాఠ్య పుస్తకాలు అందజేసినా ఉపాధ్యాయులు

- ఉపాధ్యాయులను అభినందించిన ఎంఈఓ నరసింహా



కందుకూరు,జూన్ 23 (నగర నిజం) : మండల పరిధిలోని దాసర్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని గిరిజనతండా ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సోమవారం ప్రధానోపాధ్యాయులు బిక్షపతి, ఉపాధ్యాయులు మధుకర్ లు తమసొంత ఖర్చులతో బ్యాగులు పెన్నులు,పెన్సిళ్లు, టెలివిజన్ మండల విద్యాధికారి నరసింహా ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఉపాధ్యాయులను అభినందించారు.ఈ సందర్భగా మండల విద్యాధికారి మాట్లాడుతూ,పేద బడుగు,బలహీన వర్గాల విద్యార్థులకు ఈపాఠశాలలో పని చేస్తున్నటువంటి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తమ సొంత ఖర్చుతో విద్యార్థులకు ఇటువంటి సౌకర్యాలు కల్పించడం చాలా అభినందనీయమన్నారు. వారికి మామండల విద్యాశాఖ తరఫున ప్రత్యేకమైనటువంటి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.మండలంలో ఇటువంటి ఉపాధ్యాయులు దొరకడం నా అదృష్టం అని ఆయన తెలియజేశారు. ప్రధానోపాధ్యాయులు బిక్షపతి మాట్లాడుతూ,పేద,బడుగు బలహీన వర్గాల విద్యార్థుల కోసం నేను ఏసహాయమైనా చేస్తానని,విద్యార్థులు చాలా ఉన్నత విద్యను అభ్యసించాలనేదే తన కోరిక అని ఆయన తెలిపారు.ఈకార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అంజయ్య,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కవిత, గ్రామపంచాయతీ కార్యదర్శి రమేష్, అంగన్వాడీ టీచర్,విద్యార్థిని,విద్యార్థుల తల్లిదండ్రులు,గ్రామ పెద్దలు,పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే జీయంఆర్ ఆదేశాల మేరకు నందిపేటలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ

- అర్హులైన ప్రతి పేదవారికి విడతల వారీగా ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరుగుతుంది



జూన్ 23,(నగరనిజం ప్రతినిధి)మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు మూసాపేట మండలం నందిపేట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు రమాదేవి,మాందోసిపల్లి నరసమ్మ ఇండ్ల నిర్మాణానికి సోమవారం రోజు భూమి పూజ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో దేవరకద్ర నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సూది రెడ్డి లక్ష్మీకాంత్ రెడ్డి,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు రామిరెడ్డి,పంచాయతీ కార్యదర్శి వెంకటమ్మ,హౌసింగ్ ఏఈ శశిరేఖ, సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి,కురువ గాలన్న,మొల్ల ఖాదర్,మేకల భాస్కర్,ఆకుల శ్రీనివాస్,సాలె నరసింహ,దేవర బీరప్ప,కొయ్య శ్రీనివాస్,కొయ్య వెంకటన్న,కొయ్య ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# యాదవ సామజిక వర్గానికి మంత్రి పదవి ఇవ్వాలి

- యాదవ హక్కుల పోరాట సమితి ఉపాధ్యక్షులు చిలకల శ్రీనివాస్ యాదవ్



చౌటుప్పల్ జూన్ 23 (నగర నిజం) : తెలంగాణ రాష్ట్రంలో40 లక్షల మంది ఉన్న యాదవ, కురుమలకు మంత్రి పదవి ఇవ్వాలని జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ ఉపాధ్యక్షులు చిలకల శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు.సోమవారం జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు మేకల రాములు యాదవ్ పిలుపు మేరకు గొల్ల కురుమలకు మంత్రి పదవితో పాటు 3 ఎమ్మెల్సీలు 6 కార్పొరేషన్ పదవులు కేటాయించాలని,పీసీసీలో సమూచిత స్థానం కల్పించాలని తెలంగాణలోని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయమైన గాంధీ భవన్ ముందు శాంతియుతంగా నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు చిలకల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ యాదవ గొల్ల కురుమలకు మంత్రివర్గంలో చోటు కల్పించాలని నామినేటెడ్ పదవులలో గొల్ల కురుమలకు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు.గొర్రెలు, మేకలకు వైద్య సదుపాయం, బీమా సదుపాయం కల్పించాలని కోరారు.తమ సామాజిక వర్గానికి మంత్రి పదవి ఇచ్చేంతవరకు ఈ పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. నా యొక్క పిలుపుమేరకు చౌటుప్పల్ మండల వ్యాప్తంగా ఉన్నటువంటి యాదవులు ఈ నిరసన కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.అనంతరం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ గౌడ్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ యొక్క నిరసన కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ మండలం నుండి వెళ్లిన యాదవులు యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి మార్గం నరసింహ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి మార్గం వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు ఎరసాని సతీష్ యాదవ్, మండల ఉపాధ్యక్షులు గజ్జి పాండు యాదవ్, ఎర్రగోని మల్లేష్ యాదవ్, జాల అంజయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు అండగా ఉంటా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



మహబూబ్ నగర్ జిల్లా: నగర నిజం జూన్ 23 మహబూబ్నగర్ జిల్లా పాత్రికేయ మిత్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మెట్టు గడ్డ ప్రాంతంలోని ప్రెస్ క్లబ్ లో ముడా నిధులతో ఏర్పాటు చేసిన సోమవారం నాడు బోరు మోటారు, ఆర్వో వాటర్ ప్లాంట్ ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాత్రికేయ మిత్రులు అందరూ ఐక్యంగా ఉండాలని ఎలాంటి అసమానతలు ఉండకూడదని, మీరంతా జర్నలిస్టులు అనే భావన ఉండాలన్నారు. ప్రజలకు మంచి జరగాలని తాను రాజకీయాలకు వచ్చినట్లు ఆయన తెలిపారు. అందరినీ కలుపుకొని ముందుకు పోవాలని , మీ సమస్యలను నా దృష్టికి తీసుకురావాలని, ఒక్కొక్కటి పరిష్కారిస్తానని ఆయన హామీ ఇచ్చారు. సుప్రీంకోర్టు జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇవ్వకూడదని సూచిందని అందుకే భవిష్యత్తు లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని ఆయన చెప్పారు. మీరు తొందర పడితే నష్టపోయే అవకాశం ఉంటుందని ఆయన హితవు పలికారు. అందరిని దృష్టిలో ఉంచుకుని తొందర నిర్ణయాలు తీసుకోవడం లేదని ఆయన అన్నారు. అందరూ తప్పక హెల్త్ మరియు మెడికల్ భీమా తీసుకోవాలి అని ఆయన సూచించారు. ప్రెస్ క్లబ్ లో క్రమం తప్పకుండా ప్రెస్ మీట్ లు ఏర్పాటు చేసేటట్లు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్ పి వెంకటేష్, మారేపల్లి సురేందర్ రెడ్డి, తఖి, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నరేందర్ చారి, ప్రధాన కార్యదర్శి నరేందర్, కోశాధికారి పల్లెమోని యాదయ్య, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.



Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# శ్రీ సిద్ధి వినాయక మోటార్స్ సర్వీసింగ్ సెంటర్ ప్రారంభం

- వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాలి
- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి




మహబూబ్ నగర్ జిల్లా: నగర నిజం జూన్ 23 మహబూబ్నగర్ పట్టణంలోని మోటార్ సర్వీసింగ్ ప్రారంభించిన సోమవారం నాడు వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాలని సిద్ధి వినాయక మోటార్స్ సర్వీసింగ్ సెంటర్ నిర్వాహకులకు మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సూచించారు. మహబూబ్ నగర్ పట్టణం లోని తెలంగాణ చౌరస్తా లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ సిద్ధి వినాయక మోటార్స్ సర్వీసింగ్ సెంటర్ ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించి, నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్ పి వెంకటేష్, మారేపల్లి సురేందర్ రెడ్డి, తఖి, సిద్ధి వినాయక మోటార్స్ సర్వీసింగ్ సెంటర్ నిర్వాహకులు హరిలాల్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల పట్ల యువత తస్మాత్ జాగ్రత్త శంషాబాద్ సీఐ నరేందర్ రెడ్డి

- శంషాబాద్ (మం) లోని పాల్మాకుల్ జూనియర్ కళాశాల, వర్ధమాన్ ఇంజనీరింగ్ కళాశాలలో మాదకద్రవ్యాలపై విద్యార్థులకు పోలీసులు అవగాహన సదస్సు






రాజేంద్రనగర్, జూన్ 23(నగరనిజం ప్రతినిధి):మాదకద్రవ్యాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని శంషాబాద్ రూరల్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి హెచ్చరించారు. మాదకద్రవ్యాల వాడకంతో జీవితాలు నాశనం అవుతాయనే విషయాన్ని యువత గ్రహించాలని ఆయన సూచించారు. సోమవారం నాడు రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని పాల్మాకుల్ ప్రభుత్వ కళాశాల తో పాటు కాచారం వర్ధమాన్ ఇంజనీరింగ్ కళాశాల లో బాదకద్రవ్యాల వాడకం వల్ల జరిగే అనర్థాలపై పోలీసులు విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహించారు. సీఐ నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్సైలు నరసింహారావు, సాదత్ అలీ ఈ అవగాహన సదస్సులో పాల్గొని మాదకద్రవ్యాల పై విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీఐ నరేందర్ రెడ్డి....నేటి రోజుల్లో యువత మాదక ద్రవ్యాలకు అలవాటు పడి విలువైన జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి వ్యయ ప్రయాసలకు ఓర్చి పిల్లలను చదివిస్తున్నారని చెప్పారు. అయితే కొందరు యువత తప్పుడు మార్గాల్లో ప్రయాణిస్తూ మాదకద్రవ్యాలకు అలవాటు పడుతూ జీవితాలను చిన్నాభిన్నం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యువతను లక్ష్యంగా చేసుకొని డ్రగ్స్, గంజాయి స్మగ్లర్ల గుట్ట రెచ్చిపోతోందని చెప్పారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత జీవితాలు నాశనం అవుతాయని సీఐ నరేందర్ రెడ్డి హెచ్చరించారు. ఈ నేపథ్యంలో మాదకద్రవ్యాల నిర్మూలన కోసం యువత స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల జరిగే అనర్థాలపై యువత ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా భావించి మాదకద్రవ్యాలపై యుద్ధం కొనసాగించాలని సీఐ నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడైనా మాదకద్రవ్యాల క్రయవిక్రయాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సీఐ నరేందర్ రెడ్డి సూచించారు.పాల్మాకుల్ కళాశాల ఆవరణలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటిన పోలీసులు ఈ సందర్భంగా పాల్మాకుల్ ప్రభుత్వ కళాశాల ఆవరణలో కళాశాల విద్యార్థులతో కలిసి ఎస్సై నరసింహారావు తో పాటు పోలీసు సిబ్బంది మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలని ఈ సందర్భంగా ఎస్ఐ నరసింహారావు విద్యార్థులకు పిలుపునిచ్చారు.

# మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సాయం అండగా ఉంటానని హామీ



ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ కల్వకుర్తి నియోజకవర్గానికి చెందిన కల్వకుర్తి మండలంలోని తర్నికల్ గ్రామానికి చెందిన ఓర్సు హనుమంతు అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించడం జరిగింది. ఈ విషయాన్ని తర్నికల్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతుడి కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించడం జరిగింది. కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఉప్పల చారిటబుల్ వెంకటేష్ బృందం ,బిఆర్ఎస్ పార్టీ నాయకులు తాళ్ల సురేష్ గౌడ్, రుక్మొద్దీన్, దేవయ్య ,ఏడుపుల బీరయ్య , వర్కాల పరుశరాములు , సాయి చెన్నయ్య , బంగారయ్య ,ఈశ్వరయ్య , వడ్డే రాములు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ పార్టీ రాష్ట్ర 4వ, మహాసభ జయప్రదం చేయండి ఇంటింటికి సిపిఐ పార్టీ కార్యక్రమం



- సిపిఐ పార్టీ 4వ, మహా సభలను ఆదరించండి:-సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు విఎస్ బోస్

నగర నిజం న్యూస్ జూన్ 23 జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సిపిఐ పార్టీ రాష్ట్ర 4వ, మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ పార్టీ యొక్క కార్యక్రమములను వివరిస్తూ ఇంటింటికి సిపిఐ పార్టీ కార్యక్రమాన్ని ప్రారంభించిన రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.ఎస్ బోస్ పేదల కోసం. కార్మికుల కర్షకుల కోసం నిరంతర సేవలు చేస్తూ తెలంగాణ రాష్ట్రం ఆవిరిభవించిన నుంచి సిపిఐ పార్టీ 4వ, మహాసభలను జయప్రదం చేయాలని. సిపిఐ యొక్క పోరాటాల పటిమను వివరిస్తూ మరియు మహాసభకు దాతలు విరాళాలు ఇచ్చి పార్టీ యొక్క మహాసభలకు ఆదరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు జిల్లా కార్యవర్గ సభ్యులు తోటపల్లి శంకర్, శంకర్ రావు, నిమ్మల నరసింహ, మండల కార్యదర్శి దర్శనం యాదగిరి, లక్ష్మీనారాయణ, గిరిజన సమైక్య నాయకురాలు స్వరూప ఏఐటీయూసీ మండల అధ్యక్షుల ఏ ఎల్లయ్య, సిపిఐ నాయకులు కే కురుమయ్య, సూర్యం రాజు, నాయక్ రవి నాయక్ ,మండల మహిళా సమైక్య ప్రధాన కార్యదర్శి కే కవిత, పి.నరసింహ, నాని తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కల్వకుర్తి పట్టణంలోని వ్యాపార సంస్థలు ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలి.

- కమిషనర్ మహమ్మద్ షేక్




కల్వకుర్తి: నగర నిజం జూన్ 23 కల్వకుర్తి పట్టణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా, పట్టణంలో వ్యాపారం చేసుకుంటున్న వ్యాపార సంస్థలు అందరూ తమ షాపుకు పురపాలక సంఘం నుండి ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని సోమవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు .ఇట్టి విషయంలో ట్రేడ్ లైసెన్స్ లో పొందెందుకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవలసి ఉంటుంది ముందుగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న వెంటనే ముందస్తు అనుమతి రావడం జరుగుతుంది,తదుపరి సిబ్బంది పరీక్షించిన తదుపరి కమిషనర్ డిజిటల్ సంతకంతో ట్రేడ్ లైసెన్స్ ఫైనల్ సర్టిఫికెట్ జారీ చేయడం జరుగుతుంది.కాబట్టి వ్యాపారస్తులు అందరూ ఇది గమనించి ఇనిస్టెంట్ అప్రూవల్నే ఫైనల్ సర్టిఫికెట్ అనుకోకుండా,డిజిటల్ సంతకం ఉన్న ట్రేడ్ లైసెన్స్ సర్టిఫికెట్ ని పొందాలని తెలియజేయడమైనది. అదేవిధంగా పుర సిబ్బంది ఇన్స్పెక్షన్ కి వచ్చినప్పుడు ట్రేడ్ లైసెన్స్ లేనివ్యాపారస్తులకు చట్ట ప్రకారం తగు పెనాల్టీ విధించడం జరుగుతుందని తెలియజేయడమైనది.

# -కల్వకుర్తి వెల్జాల్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించి విద్య -పరిశుభ్రత -భోజనం నాణ్యతగా ఉండాలని అధికారులకు సూచించారు

- తెలంగాణ విద్యా కమిషన్ మెంబర్ డాక్టర్ చారకొండ వెంకటేష్





రంగారెడ్డి జిల్లా: నగర నిజం జూన్ 23(ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు): తలకొండపల్లి మండలంలోని సోమవారం నాడు వెల్జాల్ హైస్కూల్ ను తెలంగాణ విద్యా కమిషన్ మెంబర్ చారకొండ వెంకటేష్ సందర్శించారు.ఈ సందర్భంగా హైస్కూల్ పరిసరాలను ,వివిధ తరగతి గదులను, కాంపౌండ్ వాల్, టాయిలెట్ సౌకర్యం పరిశీలించారు.ప్రైమరీ స్కూల్,హైస్కూల్ ఉపాధ్యాయులతో ప్రత్యేకంగా సమావేశం అయినారు.ఉపాధ్యాయుల అటెండెన్స్ రిజిస్టర్ ని పరిశీలించి టైంకు రాని వారికి సి ఎల్ వేశారు. హైస్కూల్ విద్యార్థులతో ముచ్చటించారు.

వేల్జల్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శం పాఠశాలలుగా తీర్చిదిద్దడానికి కావలసిన చక్కటి సౌకర్యాలు వెల్జాల్ హైస్కూల్ కు ఉన్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి నివేదికను అందిస్తామన్నారు. ఉపాధ్యాయ బృందం చారకొండ వెంకటేష్ ని శాలువాతో సత్కరించారు అనంతరం వేదాద్రి గుట్టపైన వెలసిన లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాన్ని సందర్శించారు.ఆలయ ట్రస్టీ చైర్మన్ శ్రీనివాస మూర్తి చారకొండ వెంకటేష్ కి జేఏసి చైర్మన్ సదానందం గౌడు కి ఘన స్వాగతం పలుకుతూ శాలువాతో సత్కరించి దేవాలయ విశిష్టతను వివరించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెర్ల వెంకటరెడ్డి మాజీ సింగల్ విండో చైర్మన్ ఏ అంజయ్య గౌడ్, వేదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయ ధర్మకర్త జి శ్రీనివాస్ మూర్తి, మాజీ ఎంపీటీసీ ఎం అంబాజీ , వెంకటాపూర్ మాజీ సర్పంచ్ పి రమేష్ యాదవ్, వెల్జాల్ మాజీ ఉపసర్పంచ్ లు బి. నర్సింలు, ఎంఏ. అజీజ్, జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయురాలు నసీం సుల్తానా, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనిత, ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లావణ్య, పి ,ఈ,టి (పి డి) పరమేష్ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు,మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎం.డి. ఆరిఫ్ ,నాయకులు, పి అశోక్ బాబు, టీ ప్రదీప్ రెడ్డి వద్దే రాజు, శ్రీరామ్ రెడ్డి, జె .నరేష్ , చిలకం రవి, ఎ.రవీందర్ గౌడ్, ఇంద్రకంటి రాములు గౌడ్, ఎం రవీందర్ గౌడ్ ,చింతకాయల లక్ష్మణ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఉర్దూ ఘర్ మహబూబ్ నగర్ ప్రతిష్టను మరింత గుర్తింపు

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి




మహబూబ్ నగర్ జిల్లా నగర నిజం జూన్ 23(ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు) మహబూబ్ నగర్ పట్టణంలోని మాడల్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహ్మద్ షబ్బీర్ అలీ అన్నారు. మహబూబ్ నగర్ సోమవారం నాడు లోని అంబేద్కర్ కళాభవన్ ఆవరణలో ఉర్దూ ఘర్ భవన నిర్మాణానికి మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తో కలిసి భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత పన్నెండు సంవత్సరాలుగా పోరాటం చేసినా ఫలితం లేకపోయిందని, ఎమ్మెల్యే గా యెన్నం శ్రీనివాస్ రెడ్డి విజయం సాధించిన తర్వాత అది సాధ్యమైందని ఆయన చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈరోజు మహబూబ్ నగర్ చరిత్రలో మరుపురాని అని అన్నారు. ఎన్నో ప్రభుత్వాలు వచ్చాయి పోయాయి కానీ, ఉర్దూ ఘర్ నిర్మాణానికి మాత్రం నోచుకోలేదని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మన మహబూబ్ నగర్ లో ఉర్దూ ఘర్ నిర్మాణానికి అవసరమైన అన్ని అనుమతులు ఇచ్చి, నిధులు మంజూరు చేశారని ఆయన గుర్తు చేశారు.ఈ ఉర్దూ ఘర్ మహబూబ్ నగర్ ప్రతిష్టను మరింత పెంచుతుంది అనుటలో అతిశయోక్తి లేదని ఆయన స్పష్టం చేశారు. ఇక్కడ నిర్మించనున్న ఈ ఐదు అంతస్థుల ఉర్దూ ఘర్ ఫంక్షన్ హాల్ కాదని, ఉర్దూ ఘర్ లో మొదటి అంతస్తులో సమావేశ మందిరం, రెండవ అంతస్తులో కల్చరల్ కార్యక్రమాల కోసం, మూడవ అంతస్తులో రీసెర్చ్ సెంటర్ మరియు లైబ్రరీ ఏర్పాటు, నాల్గవ అంతస్తులో దూరప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చే అతిథుల కోసం, ఐదవ అంతస్తులో భోజనశాల ఉంటుందన్నారు. పిల్లల్లో దాగిన సృజనాత్మకతను వెలికితీసేందుకు, పోటీ పరీక్షల్లో రాణించేందుకు లైబ్రరీ, వివిధ అంశాలపైన రీసెర్చ్ చేయడానికి రీసెర్చ్ సెంటర్ ను ఔత్సాహికులు ఉపయోగించుకోవచ్చు అని ఆయన చెప్పారు. కులమతాలకు అతీతంగా మహబూబ్ నగర్ అభివృద్ధి చెందాలని, అందరం కలిస్తేనే మహబూబ్ నగర్ అభివృద్ధి సాధ్యమని ఆయన చెప్పారు. కాంగ్రెస్ పెద్దల సహకారంతో మరిన్ని నిధులు తెచ్చి అన్ని విధాలా మహబూబ్ నగర్ ను అభివృద్ధి చేసుకుందాం అని ఆయన అన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతికి ఈ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్ మాట్లాడుతూ ఎమ్మెల్యే మహబూబ్ నగర్ ను అన్ని రంగాల్లో అద్భుతంగా అభివృద్ధి చేస్తున్నారని, నిరుద్యోగ మహిళలకు ఉచితంగా నైపుణ్య శిక్షణను అందిస్తున్నారని, వివిధ కాంపిటీటివ్ ఎగ్జామ్స్ కోసం తన సొంత నిధులతో ఉచితంగా కోచింగ్ ఇప్పిస్తున్నారని , మహబూబ్ నగర్ ను ఎడ్యుకేషనల్ హబ్ గా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ఉన్నారని, అందులో భాగంగా ఐఐఐటి కళాశాలను, పాలమూరు యూనివర్సిటీ లో లా మరియు ఇంజనీరింగ్ కళాశాల ను , మైనారిటీల కోసం మరొక ఇంజనీరింగ్ కళాశాలను తీసుకురావడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. వీరన్న పేట లో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు కోసం ఎమ్మెల్యే స్థలనీ పరిశీలన చేశారని ఆయన గుర్తు చేశారు. అంతకుముందు నిర్వాహకులు ఎమ్మెల్యే ని మరియు మహ్మద్ షబ్బీర్ అలీ ని గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ, చీఫ్ ఎడిటర్ సియాసత్ డైలీ శ్రీ ఆమేర్ అలీ ఖాన్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, ఉర్దూ అకాడమీ, చైర్మన్ తాహెర్ బిన్ హమ్దాన్, తెలంగాణ వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేని, ఫహీమ్ ఖురేషి, హజ్ కమిటీ చైర్మన్, ఖుస్రో పాషా, అవేజ్, సల్మాన్, ఫయాజ్, అజ్మత్ అలి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



# కొత్తపేట కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ చేతుల మీదుగా యూనిక్ కంప్యూటర్స్, ఘనంగా ప్రారంభం





నగర నిజం/ఎల్బీనగర్ నియోజకవర్గం కొత్తపేట డివిజన్లో నాగోల్ చౌరస్తా నుండి కొత్తపేట వెళ్లే దారిలో మొహమ్మద్ ఆదిర్,మొహమ్మద్ ఇష్టియాక్ నేతృత్వంలోని యూనిక్ కంప్యూటర్స్ నూతన షాప్ ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా స్థానిక కార్పొరేటర్ శ్రీ నాయికోటి పవన్ కుమార్ పాల్గొని వారి చేతుల మీదుగా షాప్ ప్రారంభించడం జరిగింది. అనంతరం నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా యాజమాన్యం మాట్లాడుతూ తాము లాప్టాప్స్, కంప్యూటర్స్, ప్రింటర్స్, సీసీటీవీ కెమెరా ఇన్స్టాలేషన్ సర్వీసులు%జ% అందిస్తామన్నారు.కంప్యూటర్స్ సేల్స్ అండ్ సర్వీస్ లో 20 సంవత్సరాల అనుభవంతో నాణ్యమైన సేవలు అందిస్తామన్నారు.హౌస్ విజిట్ సదుపాయం కూడా ఉందన్నారు.ఈ ప్రారంభోత్సవంలో నాయకులు సత్యనారాణ, రాజ్ కుమార్,అశ్విన్ సింగ్, తోట మహేందర్ యాదవ్, మోను తదితరులు పాల్గొన్నారు.

# నోయిడా సెక్టార్ 18లో మలబార్ గోల్డ్ డైమండ్స్ సంస్థ 400వ షోరూము ఘనంగా ప్రారంభం



నోయిడా, 23 జూన్ 2025 (నగర నిజం):నోయిడా సెక్టార్ 18లో మలబార్ గోల్డ్ డైమండ్స్ సంస్థ 400వ షోరూమును ఘనంగా ప్రారంభించింది. మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.పి. అహ్మద్ ఈ షోరూమ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ నిర్వహణ బృందంలోని ఓ.ఆషర్ (ఇండియా ఆపరేషన్స్ మేనేజింగ్ డైరెక్టర్), కె.పి. వీరనక్కుట్టి (ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్), సలీష్ మాథ్యూ (మార్కెటింగ్ అధికారి), పి.కె. సిరాజ్, ఎన్.కె. జిషాద్ తదితరులు పాల్గొన్నారు.ప్రపంచంలోని అతిపెద్ద ఆభరణాల రిటైల్ సంస్థల్లో ఒకటైన మలబార్ గోల్డ్ %ద% డైమండ్స్, ఈ కొత్త షోరూముతో 400వ అవుట్లెట్‌ను స్థాపించి మైలురాయిని చేరుకుంది. ప్రస్తుతం 13 దేశాల్లో కార్యకలాపాలు సాగిస్తున్న మలబార్, ఈ ఆర్థిక సంవత్సరంలో 15 దేశాలు, భారతదేశంలోని 22 రాష్ట్రాలు, 3 కేంద్ర పాలిత ప్రాంతాల్లో విస్తరించాలనే లక్ష్యంతో వ్యూహాన్ని రూపొందించింది.ప్రస్తుతం రూ.63,000 కోట్ల టర్నోవర్‌ను కలిగిన మలబార్, త్వరలో రూ.78,000 కోట్ల లక్ష్యాన్ని చేరుకోవాలనుకుంటోంది. దీనిలో భాగంగా దేశవ్యాప్తంగా కొత్త షోరూములు, తయారీ యూనిట్లను ఏర్పాటు చేయనున్నట్టు కంపెనీ పేర్కొంది. అలాగే, 5,000 కోట్ల పెట్టుబడి ద్వారా సంస్థ వ్యాప్తిని మరింత బలోపేతం చేయాలని నిర్ణయించుకుంది. విస్తరణ ద్వారా 3,500 మందికి పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించనుంది.ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ ఎం.పి. అహ్మద్ మాట్లాడుతూ, "నోయిడాలో 400వ షోరూమ్ ప్రారంభించడం మా బ్రాండ్‌కి గర్వకారణంగా ఉంది. మలబార్‌ను ప్రపంచంలో నంబర్ వన్ బ్రాండ్‌గా నిలబెట్టాలన్నది మా లక్ష్యం" అని తెలిపారు. సంస్థ వైస్ చైర్మన్ అబ్దుల్ సలాం మాట్లాడుతూ, "పూర్తి పారదర్శకతతో, చట్టబద్ధంగా వ్యాపారం నిర్వహిస్తూ, స్థిరమైన పునాదులపై మలబార్ నడుస్తోంది. ప్రతి కస్టమర్‌కి నాణ్యత, నైతికత కలిగిన ఆభరణాలను అందించడమే మా బాధ్యత" అని వివరించారు. ఇండియా ఆపరేషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఆషర్.ఓ మాట్లాడుతూ, "భారత మార్కెట్‌లో మలబార్‌కి భారీ వృద్ధి అవకాశాలున్నాయి. దేశ వ్యాప్తంగా మా ఉనికిని మరింత విస్తరించాలన్నది మా ప్రణాళిక" అని తెలిపారు. మలబార్ గోల్డ్ డైమండ్స్ భారత్ మరియు ప్రపంచవ్యాప్తంగా భారతీయ కళ, సంప్రదాయం ఆధారిత ఆభరణాల వాణిజ్యానికి నడిపించే ప్రముఖ బ్రాండ్‌గా కొనసాగుతోంది.సమాజానికి సేవ చేయాలనే దృక్పథంతో మలబార్ గ్రూప్ పలు సామాజిక కార్యక్రమాలు చేపడుతోంది. 'హంగర్ ఫ్రీ వరల్డ్' పేరుతో ప్రారంభించిన కార్యక్రమంలో భారతదేశం, ఆఫ్రికా దేశాల్లో రోజూ 70,000 మందికి పోషకాహారం అందిస్తోంది. అలాగే నిరుపేద మహిళల కోసం 'గ్రాండ్ మా హోమ్' వంటి ఆశ్రయ కేంద్రాలు కూడా ఏర్పాటు చేసింది.1993లో స్థాపితమైన మలబార్ గోల్డ్ డైమండ్స్, నేడు ప్రపంచవ్యాప్తంగా 13 దేశాల్లో 400 షోరూములతో విస్తరించి, దాదాపు 25,000 మందికి పైగా ఉద్యోగులను కలిగి ఉంది. నాణ్యత, విశ్వసనీయత, బాధ్యతాయుతమైన వ్యాపార నైతికతలతో ప్రపంచంలో అత్యంత విశ్వసనీయ ఆభరణాల బ్రాండుగా మలబార్ కొనసాగుతోంది.

# పర్యావరణ పరిరక్షణలో చెట్లు కీలక పాత్ర

- మొక్కలు నాటిన తూప్రాన్ పురపాలక సంఘం , పోలీస్ శాఖ సిబ్బంది



మెదక్ బ్యూరో,/ నగర నిజం:తూప్రాన్ పురపాలక సంఘం , పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డ్రగ్స్ నిర్మూలన కార్యక్రమాల్లో భాగంగా తూప్రాన్ మున్సిపల్ పెద్ద చెరువు కట్ట పైన మొక్కలను మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష రెడ్డి, సిఐ రంగాకృష్ణ ,ఎస్ఐ శివానందములు గార్ల ఆధ్వర్యంలో మొక్కలను నాటారు. పర్యావరణ పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నవి ఏవైనా ఉన్నాయంటే అవి మొక్కలు మాత్రమేనని వీటి ద్వారా స్వచ్ఛమైన ఆక్సిజన్, ఆహ్లాద కరమైనటువంటి వాతావరణం, పచ్చల హారంగా ప్రాంతం రూపుదిద్దుకుటుందని తెలియజేశారు. యువత డ్రగ్స్ బారిన పడకుండా మంచి బాటలో నడవాలని సూచించారు.ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది మేనేజర్ రఘువరన్, సీనియర్ అసిస్టెంట్ దుర్గయ్య , ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ మధు , శానిటరీ ఇన్స్పెక్టర్ భాస్కర్ ,పోలీస్ శాఖ అధికారులు , మెప్మా ఆర్పీలో తదితరులు ఉన్నారు.

# శ్యామ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా పూలతో ఘన నివాళులు అర్పించిన - బిజెపి నాయకులు.




మెదక్ బ్యూరో/ నగర నిజం: ఒకే దేశంలో రెండు జెండాలు, రెండు రాజ్యాగాలు, రెండు చట్టాలు చెల్లవంటు నినదించిన స్వాతంత్ర సమరయోధులు భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు లిడా,, శ్యామ ప్రసాద్ ముఖర్జీ గారి వర్ధంతి సందర్భంగా మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల కేంద్రంలో ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో మనోహరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు బక్క వెంకటేష్ గౌడ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు కమ్మరి నరేంద్ర చారి, మండల ప్రధాన కార్యదర్శి వెంకటోళ్ల సాయి కిరణ్ గౌడ్,జిల్లా నాయకులు పురం మహేష్ ముదిరాజ్ గారు, మాజీ సర్పంచ్ ఐలయ్య టౌన్ ప్రెసిడెంట్ శ్రీశైలం , బూత్ కమిటీ అధ్యక్షులు సందా ప్రవీణ్ యాదవ్ , కళ్ళకల్ గ్రామ అధ్యక్షులు కొత్తూరి మల్లేష్,ఎర్ర కృష్ణ, నాగు ముదిరాజ్, నేతికుంట గణేష్,వడ్ల ప్రవీణ్ చారి,సదశివుడు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు వెలుగులు నింపేందుకే ఉచిత కంటి వైద్య శిబిరం

- కంటి సమస్యతో బాధపడు తున్న వారు శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు లొంక నర్సిములు..



నగర నిజం తాండూర్ ప్రతినిధి జూన్ 23::కంటి సమస్యతో బాధపడుతున్న వారి జీవితంలో వెలుగులు నింపేందుకే ఉచిత కంటి వైద్య శిబిరాలు. తాండూర్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో నిరంతరం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు లొంక నర్సిములు, ఎల్ఎన్ఆర్ యువసేన సభ్యులు స్పష్టం చేశారు. ఆదివారం పెద్దేముల్ మండల కేంద్రంలో శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఎల్ ఎన్ ఆర్ యువసేన ఆధ్వర్యంలో లొంక నర్సిములు ప్రారంభించారు.ఈ సందర్భంగా లొంక నర్సిములు,పలువురు మాట్లాడుతూ.. నియోజక వర్గంలో ఇప్పటివరకూ ఎనిమిది వేల మంది వరకూ పాల్గొన్నారని..వారిలో ఆరు వందల మంది వరకూ కంటి ఆపరేషన్లు చేయించడం జరిగిందని వివరించారు. మరొకవైపు.. కంటి సమస్యతో బాధపడుతున్న వారు తమను ఎల్ ఎన్ ఆర్ యువసేన సభ్యులను సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్లారెడ్డి, ప్రవీణ్ కుమార్, డివై నర్సిములు, యువసేన సభ్యులు రాంరెడ్డి, సురేష్, వెంకట్, రాములు, సంగమేశ్వర్, లొంక వెంకట్, సంజు, సాయిలు, సచిన్ తదితరులు పాల్గొన్నారు.

# విచ్చలవిడిగా ఇసుక రవాణా

- పట్టించుకోని మైనింగ్, రెవెన్యూ, సంబంధిత శాఖ అధికారులు
- వెల్దుర్తి మండలం మా మన్నే వారి జలాల్పూర్ లో అక్రమ ఇసుక రవాణా.



మెదక్ బ్యూరో/ నగర నిజం: తూప్రాన్: వివరాల్లోకి వెళితే మెదక్ జిల్లా వెల్దుర్తి మండల పరిధిలోని మన్నె వారి జలాల్పూర్ గ్రామ పరిసరాల్లోని హల్దీ వాగు లోంచి అక్రమంగా ఇసుక లారీలతో అక్రమ మట్టి రవాణా మూడు పువ్వులు ఆరు కాయలుగా నడుస్తుందని రైతులు కుల సంఘాల నాయకులు మీడియాతో వాపోయారు. రైతులకు నీరు కావాలంటే వావులో బావులతో మాత్రమే వ్యవసాయం చేసుకునే పరిస్థితి ఉందని చుట్టుపక్కల ఇప్పటివరకు బోర్లు వేసే పరిస్థితి రాలేదని, కానీ అక్రమంగా రోజు నాలుగైదు ట్రాక్టర్లు మట్టి తరలించడంతో వాగు నుండి ఇసుక అక్రమ రవాణా బోరుబావిలో నీళ్లు అడగంటి పోతున్నాయని, అక్రమ ఇసుక రవాణా తో ప్రభుత్వానికి కోట్ల రూపాయల నష్టం జరుగుతుందని, జిల్లాలోని తూప్రాన్, మెదక్, నర్సాపూర్ డివిజన్లో పరిధిలో అక్రమసిక మట్టి జోరుగా సాగుతుంది, సంబంధిత అధికారులకు నిమ్మకు నీరతకపోవడం గమనార్హం.వాల్టా యాక్ట తూట్లు కొడుతూ ఎలాంటి పర్మిషన్ లేకుండా ఇసుక రవాణా చేస్తున్న ఇసుక మాఫియా పై చర్యలు తీసుకోవాలని మీడియాతో తెలిపారు.

# దళితులపై దౌర్జన్యం దాడులు ఆపి నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలి చేయాలి

- కెవిపిఎస్,సీఐటీయూ ప్రజా సంఘాల డిమాండ్





నగర నిజం తాండూర్ ప్రతినిధి జూన్ 23 ::::కెవిపిఎస్, సిఐటియు దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తాండూర్ సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం సబ్ కలెక్టర్కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా కేవీపీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కే.శ్రీనివాస్ మాట్లాడుతూ రాస్నామ్ గ్రామ పరిధిలోని సర్వేనెంబర్ 129, విస్తీర్ణం 1-00 ఇట్టి భూమి దళితుల స్మశాన వాటికను కబ్జా చేసి, ప్రభుత్వము దళితుల స్మశాన వాటికకు వెళ్లే సిసి రోడ్డును రాస్నామ్ గ్రామానికి చెందిన కొంతమంది ప్రోత్బలంతో రైకల రఫీక్, రైకల ఇసుబి, రైకల మక్తర్, రైకల ముకేద్ కలిసి అర్ధరాత్రి సమయంలో జెసిబి సహాయంతో అక్రమంగా దౌర్జన్యంగా సీసీ రోడ్డు ను ధ్వంసం చేయడం జరిగింది. ఇట్టి ఘటన తెలుసుకుని రాస్నామ్ గ్రామానికి చెందిన గంజాయి ఆశప్ప, మరికొంత మంది కలిసి అదే రాత్రి ఘటన స్థలానికి వెళ్లి రఫిక్ కుటుంబ సభ్యులతో మా రోడ్డుని ఎందుకు ధ్వంసం చేస్తున్నారని అడగగా మాల మాదిగ లంజ కొడుకుల్లారా అని కులం పేరుతో దూశించి నానా బూతులు తిట్టడం జరిగింది. దళితుల స్మశానవాటికలు కబ్జా చేసి, ప్రభుత్వం ప్రభుత్వ నిధులతో సిసి రోడ్లు వేయడం జరిగింది. ఇట్టి సీసీ రోడ్డుని ధ్వంసం చేసిన వ్యక్తులపై కేసు నమోదు చేసి వెంటనే అలా చేయాలి. హాజిపూర్ గ్రామానికి చెందిన సిహెచ్ రవికుమార్ గోరేపల్లి శివారులోని శ్రీనివాస్ యొక్క సర్వేనెంబర్195, 196 విస్తీర్ణం 18 ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని సాగు చేసుకుంటూ, విత్తనాలు వేస్తుండగా దొంగ చాటున, దౌర్జన్యంగా మూకుమ్మడిగా వచ్చేసి దాడి చేయడం జరిగింది. దాడి చేసిన నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలి. తాండూరు మండలం చెన్నకేశవరెడ్డి గ్రామానికి చెందిన ఎరుకలి కులస్తులైన బసవరాజ్ దంపతులపై నూజన్నగా దాడి చేసి చంపుతామని బెదిరిస్తూ ఊర్లో నుండి వెళ్లిపోవాలని కుటుంబాలను భయభ్రాంతులకు గురి చేస్తున్న నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలి. లేనిపక్షంలో కేవీపీస్ దళిత ప్రజాసంఘాల ఆధ్వర్యంలో తాండూర్ డి.ఎస్.పి కార్యాలయం ముందు నిరాహార దీక్షలు చేస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇట్టి కార్యక్రమంలో రాస్నామ్ గ్రామం దళితులు గంజాయి ఆశప్ప, బ్యాగరి బ్యాగారి అంజిలప్ప, నత్తి భాస్కర్, కుమ్మరిపల్లి లక్ష్మప్ప, కుమ్మరపల్లి వీరప్ప, గంజాయి అంజిలయ్య, బాధితులు సిహెచ్ రవికుమార్, బసవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పులిమామిడి పాఠశాలలో బేస్ లైన్ సర్వే నిర్వహించిన సిజిఆర్ సంస్థ



కందుకూరు,జూన్ 23 :డిపార్ట్మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ మరియు కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ పర్యావరణ సంస్థ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఎల్ఫ్ యంగ్ఎర్త్ లీడర్ ప్రోగ్రాంలో భాగంగా సోమవారం కందుకూరు మండలంలోని జడ్పిహెచ్ఎస్ పులిమామిడి పాఠశాలలో సిజిఆర్ సంస్థ రంగారెడ్డి జిల్లా కో-ఆర్డినేటర్ రజనికాంత్ బేస్ లైన్ సర్వే నిర్వహించి పాఠశాలకు సంబంధించిన పూర్తి వివరాలు ప్రధానోపాధ్యాయులు సిరిపురం రవీందర్ రెడ్డి నుండి నమోదు చేసుకోన్నారు.ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ,పులిమామిడి పాఠశాలలో వాటర్ హార్వెస్టింగ్ పిట్,కంపోస్ట్ పిట్,డిక్లేర్ నో ప్లాస్టిక్ జోన్,డిక్లరేషన్ ఆఫ్ మదర్ ట్రీ, కిచెన్ గార్డెన్,సాయిల్ అండ్ సీడ్ మ్యూజియం,మెడిసినల్ గార్డెన్,రెన్యువల్ ఎనర్జి (సోలార్),ప్లాంటేషన్,ప్రిపరేషన్ అఫ్ విలేజ్ జియోగ్రఫీ మ్యాప్ అండ్ రిపోర్ట్, ప్లాంటేషన్ వంటి కార్యక్రమాలు నిర్వాహణకు తోడ్పడుతున్నందుకు సిజిఆర్ సంస్థకు పాఠశాల తరుపున ధన్యవాదాలు తెలియజేశారు.టమ పాఠశాల అభివృద్ధి కొసం సిజిఆర్ సంస్థ కృషి చేస్తుండడం తాము విద్యార్థులు చేసుకున్న అదృష్టం అని ఆయన అన్నారు.ఈకార్యక్రమంలో సహా ఉపాద్యాయులు,సిజిఆర్ సంస్థ ప్రతినిధులు,విద్యార్థులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# పోతాన్ పల్లి విద్యార్థులకు స్కూల్ బ్యాగులు అందించిన ఎర్రం సిద్ధిరాములు దంపతులు

● గ్రామంలో పలు సేవలందిస్తున్న ఎర్రం సిద్ధిరాములు కుటుంబ సభ్యులు






మెదక్ బ్యూరో/ నగర నిజం: మాసాయిపేట మండలంలోని పోతాన్ పల్లి జడ్పీహెచ్ఎస్, ప్రాథమికోన్నత పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు పోతాన్ పల్లి గ్రామానికి చెందిన ఎర్రం బాల్ రాజయ్య కుమారుడు ఎర్రం సిద్ధిరాములు దంపతులు ఉచితంగా 180 స్కూల్ బ్యాగులను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా సొంత గ్రామంలోని ప్రజలకు సేవలందించడం గొప్పగా భావిస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు ఉచితంగా బ్యాగులు అందించడంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. పాఠశాలలో ప్రహరీ గోడ, ఉపాధ్యాయుల కొరత సమస్యలు ఉన్నట్లుగా జడ్పీహెచ్ఎస్, ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాగారెడ్డి, నాగరాజు లు సిద్ధిరాములు కుటుంబ సభ్యులకు విన్నవించగా వెంటనే స్పందించి, ప్రహరీ గోడ నిర్మాణాన్ని చేపట్టడానికి ఒప్పుకున్నారు. అనంతరం పాఠశాలలో ఒక విద్యా వాలంటీర్ ను నియమించుకోవాలని, వారికి గౌరవ వేతనాన్ని ప్రతినెలా తానే చెల్లిస్తానని హామీ ఇచ్చారు. ఎర్రం సిద్ధిరాములు, సోదరులు, వారి కుటుంబ సభ్యులు పోతాన్ పల్లి గ్రామంలో కూడా హనుమాన్, పోచమ్మ, మల్లన్న ఆలయాల నూతన నిర్మాణాలు చేపట్టి, పూర్తి చేశారు. ఎర్రం బాల్ రాజయ్య కుమారులు సిద్ధిరాములు, వారి సోదరులు గ్రామంలో చేస్తున్న సేవలకు గాను గ్రామ ప్రజలు వారి సేవా కార్యక్రమాలను కొనియాడుతూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాగారెడ్డి నాగరాజు, తాజా మాజీ సర్పంచ్ సంతోష సిద్దిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి అశోక్, సొసైటీ డైరెక్టర్ సిద్ధిరాములు, అడవి చైర్మన్ అంజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్ల మధుసూదన్ రెడ్డి, ఉపాధ్యాయులు విష్ణువర్ధన్, హరికిషన్ రెడ్డి, సత్యానంద్, సింధు రమేష్ తప్పెట్ల, పాఠశాలల చైర్మన్ లు హేమలత, గంగమణి, గ్రామస్తులు గబ్బుల కోటేష్, తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

● ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నాం

● అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు

● ఫార్మాసిటీ రైతులకు అండగా ఉంటాం

● ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

● పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు



ఇబ్రహీంపట్నం, జూన్ 23 ( నగరనిజం ) : రాష్ట్రంలో ఎప్పుడు లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల సంక్షేమం కోసం ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, సబ్సిడీపై గ్యాస్, మహిళా ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. మంగళవారం యాచారం మండల పరిధిలోని మంతన్ గౌరెల్లి, మాల్, నల్లవెల్లి, చింతపట్ల, తమ్ములోనిగూడా గ్రామాలలో సుమారు రూ. 2 కోట్ల 36 లక్షల 50 వేల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులకు,శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు వివిధ శాఖల అధికారులతో కలిసి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నిరుపేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందన్నారు. ఇచ్చిన హామీలన్నీ సుమారు నూటికి 90 శాతం పూర్తయ్యాయని త్వరలో పది శాతం పూర్తి అవుతాయని తెలిపారు. గత పది సంవత్సరాల కాలంలో బీఆర్ఎస్ నిరుపేదలకు ఇల్లు కట్టించడంలో విఫలమైందని దుయ్యబట్టారు. నేడు నిరుపేదల ఇండ్ల సహకారం కల నెరవేరిందని గుర్తు చేశారు. రైతుబంధుతో సంపన్నులకు దోచిపెట్టిన బీఆర్ఎస్ ప్రభుత్వం నేడు వాటిని అరికట్టేందుకే సాగుచేసిన భూములకే పరిహారం రైతుబంధు రైతు భరోసా కార్యక్రమం అందుతుందని తెలిపారు. మాల్ గ్రామంలో నాలుగు ఎకరాల్లో అంగడి సంత కోసం భూమి కేటాయిస్తూ తక్షణమే ఏర్పాట్లు పూర్తి చేయాలని తహసిల్దార్ అయ్యప్పకు సూచన చేశారు. ఇందిరమ్మ ఇల్లు పథకంలో ఇల్లు రాని వారు నిరాశ చెందవద్దని అర్హులందరికీ ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. గ్రామాలలో త్రాగునీటి సమస్య ఉందని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ప్రతి ఒక్కరికి సరైన నీటిని అందించేలా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. ఫార్మసిటి రైతులు దిగులు చెందవద్దని వారి సమస్యలను పరిష్కారం కోసం తనవంతుగా నిరంతరం కృషి చేస్తున్నానని, త్వరలో అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. విద్యుత్ అధికారులు ఎక్కడ ఆటంకం కలగకుండా విధులు నిర్వర్తించాలని, వర్షాకాలం దృష్ట్యా ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని సంబంధిత అధికారులకు సూచన చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్ రెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి వెంకటేష్ నాయక్, ప్రత్యేకాధికారి మాధవరావు, తహశీల్దార్ అయ్యప్ప, ఎంపీడీవో బాలశంకర్, మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బిలకంటి శేఖర్ రెడ్డి, అమృతా సాగర్, యాచారం మండల అధ్యక్షులు, డైరెక్టర్ మస్కు నరసింహా, ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు వెంకట్ రెడ్డి, సుధాకర్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన రైతులకు రైతు భరోసా ఇవ్వాల్సిందే..

● సాగు చేస్తున్న ప్రతి రైతుకు రైతు భరోసా వర్తింపజేయాలి

● సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బోడ సామేల్

● పట్నం తహశీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ(ఎం) ధర్నా



ఇబ్రహీంపట్నం, జూన్ 23 ( నగరనిజం ) : ఇబ్రహీంపట్నం మండలంలో సాగుచేస్తున్న రైతులందరికీ రైతు భరోసా తక్షణమే ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.సామెల్ డిమాండ్ చేశారు. అర్హులైన రైతులకు రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం తహశీల్దార్ కార్యాలయం ఎదుట రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో రైతులకు అనేక హామీలు ఇచ్చిందని, అందులో భాగంగానే రైతులను అప్పుల ఊబి నుంచి బయటపడేయటం కోసం వ్యవసాయ పెట్టుబడికి సాయం కింద ఎకరాకు సంవత్సరానికి పదిహేను వేల రూపాయిలు చొప్పున రైతులకు అందిస్తామని చెప్పిందిని, ప్రస్తుతం ఎకరాకు ఆరు వేల రూపాయిలు మాత్రమే ఇస్తుందని అన్నారు. అది కూడా ఔటర్ రింగ్ రోడ్డుకు అనుకుని ఉన్న జిల్లాలోని తొమ్మిది మండలాలకు ఇవ్వటం లేదన్నారు. ఇబ్రహీంపట్నం మండలంలో రైతులకు ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో కూడా ఇబ్రహీంపట్నం మండలంలోని ఏ ఒక్క రైతుకు కూడా పెట్టుబడి సాయం అందించటం లేదన్నారు. మండలంలో పెద్ద ఎత్తున వరి, కూరగాయలు, ఆకుకూరలు పండ్లు పండిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం రైతులు వ్యవసాయం చేయటం లేదన్న కారణంతో రైతుభరోసా నిలిపివేయటం సమంజసం కాదని, రైతు భరోసా నిలిపివేయటం వల్ల వేలమంది రైతులు నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పెట్టుబడి సాయం కోసం రైతులు వెయ్యి కళ్ళతో ఎదురు చూస్తున్నారన్నారు. ప్రభుత్వం ఎలాంటి వ్యత్యాసాలు చూడకుండా తక్షణమే అర్హులైన ప్రతి రైతుకు పెట్టుబడి సాయం నిధులు అందేలా చూడాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేకు మంత్రి పదవి మీద ఉన్న ధ్యాస రైతుల మీద లేదని వాపోయారు. అర్హులైన రైతులందరికీ రైతు భరోసా ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతులందరినీ సమీకరించి పెద్ద ఎత్తున పోరాటానికి సిద్ధం అవుతామని హెచ్చరించారు. అనంతరం తహశీల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సీహెచ్.జంగయ్య, పి.జగన్, మండల కార్యదర్శి సీహెచ్.బుగ్గరాములు, మున్సిపల్ కార్యదర్శి సీహెచ్.ఎల్లేష్, సీపీఎం నాయకులు డి.గణేష్, ఎం.వెంకటేష్, సీహెచ్.ముసిలయ్య, నర్సింహ్మా, నీరుడు బిక్షపతి, జంగయ్య, మల్లేష్, పురుషోత్తం, ఆనంద్, విఘ్నేష్ దాసు, గణేష్, అశోక్, స్కైలాబ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖాముఖీ



మెదక్ బ్యూరో/ నగర నిజం,23 జూన్-2025 జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వానాకాలం 2025 కి సంబంధించి పంట సాగు కై పెట్టుబడి సాయాన్ని రైతు భరోసా పథకం ద్వారా నిధులను విజయవంతంగా రైతుల ఖాతాలో జమ చేసిన సందర్భంగా..రేపు ( మంగళవారం)సాయంత్రం 6 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి హైదరాబాద్ నుండి రైతులతో ముఖాముఖి నిర్వహించనున్నట్లు లిజిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు .ఒక పండుగలా ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ప్రతి రైతు వేదిక వద్ద ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.ఇందుకోసం ప్రతీ రైతు వేదిక కి ఒక నోడల్ ఆఫీసర్ గా మండల స్థాయి అధికారిని నియమించి రైతు వేదికల వద్దకు పెద్ద ఎత్తున ప్రజాప్రతినిధులు, రైతులు చేరుకునేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు: రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకం పేరు రైతు భరోసా. ప్రవేశపెట్టిందని తెలిపారు.జిల్లాలో2,54,504 మంది రైతుల ఖాతాల్లో రూ207.14. కోట్లు నేరుగా జమ చేయడం జరిగిందన్నారు.ఆర్థిక సహాయం అందించడం ద్వారా రైతులకు సాధికారత కల్పించేందుకు ప్రభుత్వం రైతు భరోసా పథకాన్ని అమలు చేస్తోంది. దేశంలోనే రైతుల కోసం ఇలాంటి పథకాన్ని అమలు చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ. ఈ పథకం కింద ఎప్పటికప్పుడు కొత్తగా అర్హత పొందిన రైతులను చేర్చుతున్నారు. రైతు భరోసా పథకం రైతులకు పెట్టుబడి సాయం అందించడమే కాకుండా, గ్రామీణ జీవనోపాధిని మెరుగుపరచడానికి, తెలంగాణలో వ్యవసాయ ఆర్థిక వ్యవస్థను బలపరిచేందుకు దోహదపడుతోంది. అన్నారు.రైతు భరోసా కింద. ఇప్పటి వరకు మెదక్ జిల్లాలో2,54,504 మంది రైతుల ఖాతాల్లో రూ207.14. కోట్లు నేరుగా వారి బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరిగింది.భూ భారతి రెవెన్యూ సదస్సులలో స్వీకరించిన దరఖాస్తులు పరిష్కరించేందుకు పటిష్ట కార్యాచరణ ద్వారా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తాసిల్దార్లను ఆదేశించారు.



మెదక్ బ్యూరో/ నగర నిజం,23 జూన్-2025 కార్యాలయ వీడియో సమావేశ హాల్ నందు భూభారతి రెవెన్యూ సదస్సులో స్వీకరించిన దరఖాస్తులు పరిష్కారానికి సంబంధించి చేపట్టవలసిన చర్యలపై కార్యాచరణ ప్రణాళికను ఆర్డీవోలు, తాసిల్దారులు, డిప్యూటీ తాసిల్దారులతో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓ భారతి రెవెన్యూ సదస్సులో 35 వేల దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని కేటగిరి వారిగా తీసుకున్న దరఖాస్తులపై పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తహసీల్దార్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్ డి ఓ రమాదేవి తూప్రాన్ ఆర్డీవో జై చంద్ర రెడ్డి నర్సాపూర్ ఆర్డీవో మైపాల్ రెడ్డి, సంబంధిత తాసిల్దారులు, డిప్యూటీ తాసిల్దారులు పాల్గొన్నారు.

# అధికారులు జవాబీదారుగా పని చేయాలి



● ప్రజావాణిలో పెండింగ్ దరఖాస్తులపై శ్రద్ధ పెట్టాలి

● 119 దరఖాస్తుల స్వీకరణ

● జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ బ్యూరో/ నగర నిజం,23 జూన్-2025అధికారులు జవాబీదారుగా విధులు నిర్వహించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు.

జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో ప్రజల నుంచి కలెక్టర్ , అదనపు కలెక్టర్ నగేష్ , జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. పెండింగ్ దరఖాస్తులపై శ్రద్ధ పెట్టాలని , ప్రజావాణిలో మొత్తం 119 దరఖాస్తు వచ్చాయని, వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయా శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను కూలం కషంగా పరిశీలించి, పెండింగ్ ఉంచకుండా, సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు ఆయా శాఖలకు వచ్చిన దరఖాస్తులు రెవెన్యూ భూ సమస్యలకు సంబంధించి-50, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు,- 20, పింఛన్లు -03, ఎంప్లాయిమెంట్ -05, ఇతర సమస్యలు -41 మొత్తం 119 దరఖాస్తులు స్వీకరించడం జరిగింది.ఈ ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# పుస్తకాలు విక్రయిస్తున్న స్కూళ్లపై చర్యలు తీసుకోవాలి

● పట్నం ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి ఏర్పుల తరంగ్

● ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న ప్రైవేట్ పాఠశాలలు

● పుస్తకాల గదిని సీజ్ చేసిన మండల విద్యాధికారి



ఇబ్రహీంపట్నం, జూన్ 23 ( నగరనిజం ) : అధిక ధరలకు పుస్తకాలు విక్రయిస్తున్న ప్రైవేట్ స్కూళ్లపై చర్యలు తీసుకోవాలని ఇబ్రహీంపట్నం ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి ఏర్పుల తరంగ్ డిమాండ్ చేశారు. సోమవారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని నాగార్జున స్కూల్లో పుస్తకాలు అమ్ముతుండగా ఎస్ఎఫ్ఐ నాయకులు అడ్డుకున్నారు. దాంతో స్కూల్ సిబ్బందికి, ఎస్ఎఫ్ఐ నాయకులకు వాగ్వివాదం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి తరంగ్ మాట్లాడుతూ... యదేచ్ఛగా ఎలాంటి అనుమతులు లేకుండా అధిక ధరలకు పుస్తకాలు విక్రయిస్తున్నారని, వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యాలు పుస్తకాల పేరుతో తల్లిదండ్రులను కూడా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ప్రైవేట్ స్కూళ్లల్లో ఇంత ఘోరం జరుగుతున్న విద్యాశాఖ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల జీవితాలతో ప్రైవేట్ పాఠశాలలు చెలగాటం ఆడుతున్నాయన్నారు. అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ స్కూళ్ల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పుస్తకాలు అమ్ముతున్న స్కూళ్ల పై చర్యలు తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. నాగార్జున స్కూల్ పై మండల విద్యాధికారికి ఫిర్యాదు చేశామని, ఆయన వెంటనే పుస్తకాల గదిని సీజ్ చేశారని వారు తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా పుస్తకాలు అమ్మొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు వంశీ, మండల కార్యదర్శి మద్దెల శ్రీకాంత్, కార్యదర్శి రాంచరణ్, నాయకులు వినయ్, ప్రణయ్, మనోహర్, రాము, సాయిరాం, ఎస్ఎఫ్ఐ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ఇబ్రహీంపట్నం, జూన్ 23 ( నగరనిజం ) : తుర్కయంజాల్ సబ్ స్టేషన్ పరిధి 11 కేవీ గుర్రంగూడ, ఆదిత్యానగర్ ఫీడర్ కింద చెట్ల కొమ్మల నరికివేత కారణంగా మంగళవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుందని ఏఈ రవీందర్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి 1 గంటల వరకు గుర్రంగూడ ఫీడర్ పరిధి పోస్టల్ కాలనీ, గోల్డ్ ఫేజ్ కాలనీ, జక్కిడి సత్తిరెడ్డి కాలనీ, సావిత్రమ్మ కాలనీ, బాబిర్ రెడ్డి కాలనీ, వేంకటేశ్వర కాలనీ, శ్రీనివాసపురం కాలనీ, గాద్వి ఎన్ క్లేవ్, వినాయకనగర్, శ్రీకృష్ణ కాలనీ, పంచాయతీరాజ్ కాలనీ, బృందావనం కాలనీలో సరఫరా నిలిపివేయనున్నారు. మధ్యాహ్నం 2 నుంచి ఆదిత్యానగర్ ఫీడర్ కింది ఆదిత్యానగర్, జయసూర్యపట్నం, లక్ష్మీనగర్, జిబిఆర్ కాలనీ, శ్రీశ్రీ అవెన్యూ, గుర్రంగూడ గ్రామం, ఎస్బిఆర్ కాలనీ, సాయిదుర్గా కాలనీ, సాయిహోమ్స్, టీచర్స్ కాలనీ, టీచర్స్ గ్రిల్డ్ కాలనీ, రాజలక్ష్మి కాలనీ, శ్రీలక్ష్మీ కాలనీ, మ్యాట్రిక్స్ రిచ్ వ్యాలిలో సరఫరాను నిలిపివేయనున్నామని, వినియోగదారులు సహకరించాలని ఏఈ కోరారు.

# జమ్మికుంటలో బుక్స్ డొనేట్



మెదక్ బ్యూరో/ నగర నిజం: హైదరాబాద్ చంపాపేట నాగేశ్వరావు ఆయుర్వేదిక్ హాస్పిటల్ వారి ఆధ్వర్యం లో నగేష్ ఆకుల చారిటబుల్ ట్రస్ట్ వారు చిన్న పిల్లలకి జమ్మికుంట లో బుక్స్ డొనేట్ చేయడం జరిగింది.

# చింతలకుంట రేడియో టవర్ సమీపంలో హిమాలయ హాస్పిటల్స్ ప్రారంభోత్సవం






ఎల్‌బినగర్ / నగరనిజం : చింతలకుంట రేడియో టవర్ సమీపంలో హిమాలయ హాస్పిటల్స్ ఎంతో ఘనంగా ప్రారంభోత్సవం జరిగింది. ఈ సందర్భంగా డైరెక్టర్ డాక్టర్ వినయ్ రెడ్డి మాట్లాడుతూ...మావద్ద అధునాతన పరికరాలతో అందుబాటు ఫీజుతో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని అన్నారు. ఈ హాస్పిటల్ స్థాపించడం ముఖ్య ఉద్దేశం అన్ని రోగాలకు చికిత్స ఒకటే దగ్గర ఉండే విధంగా అలాగే అన్ని తరగతుల ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించడమేనని అన్నారు. ఒక నెలపాటు ఉచిత ఓపీలు ఉంటాయని, మందులపై 20% డిస్కౌంట్ ఉంటుందని అన్నారు. మరిన్ని వివరాల కొరకు గూగుల్లో డబ్ల్యు డబ్ల్యు డాట్ హిమాలయ హాస్పిటల్స్. కామ్ అని టైప్ చేస్తే తెలుస్తాయని ఫోన్ ద్వారా అయితే 7842666108 నెంబర్ కు సంప్రదించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు డాక్టర్ ఉమాకాంత్, డాక్టర్ గిరిధర్, రమణారెడ్డి,వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన త్యాగరాయ నగర్ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాలు





ఎల్‌బినగర్ / నగరనిజం : నాగోల్ డివిజన్ పరిధి త్యాగరాయ నగర్ లోని శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాస్థానం లో శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య శ్రీ విరుపాక్ష విద్యారణ్య స్వాముల వారి ఆధ్వర్యంలో కాలనీవాసుల సహకారంతో నిర్వహించినటువంటి 28వ వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం నాడు 5వ రోజు ఘనంగా ముగిసాయి. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ ఐదు రోజుల్లో భాగంగా చివరి రోజు సోమవారం నాడు 23వ తేదీన సుప్రభాత సేవ, బాల భోగం, నిత్య హెూమాలు, బలిహరణం, మహా పూర్ణాహుతి, చక్రస్నానం, శ్రీ జగద్గురు శంకరాచార్య విరుపాక్ష విద్యారణ్య స్వాముల వారికి ఘన స్వాగతం, తీర్థప్రసాద వితరణ ఎంతో భక్తి శ్రద్ధలతో జరిగాయి.. భక్తులు, కాలనీ వాసులు, ఇతర కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

NN NEWS
నగరనిజం

NN NEWS

నగర నిజం

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE